
మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 238 | కర్నూలు | ఆదివారం సెప్టెంబర్ 28 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## భారత్ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు: సీఎం చంద్రబాబు



అమరావతి, సెప్టెంబర్ 27(శ్రీచక్ర) : బీఎస్ఎన్ ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ కింద దేశవ్యాప్తంగా 97,500 టవర్లను ఒడిశా రాష్ట్రం జార్సుగుడా నుంచి ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. దీనిపై విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. దేశాన్ని నడిపించే నాయకుడు లేక ఇన్ని రోజులు అవస్థలు పడ్డామని.. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారని ప్రధాని మోదీని కొనియాడారు. ఒకప్పుడు లైటింగ్ కాల్ బుక్ చేస్తే వారం రోజులకు వచ్చేదని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు.బీఎస్ఎన్ఎల్ ఒక శక్తివంతమైన ఆర్గనైజేషన్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి దూరదృష్టే విజన్ అని ప్రశంసించారు. మోదీ ఆధ్వర్యంలో 100 దేశాలకు కొవిడ్ వ్యాక్సిన్ ఇచ్చిన దేశం భారతదేశమని తెలిపారు. భారతదేశం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తోందని.. అది ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఫోన్ అనేది మల్టీపర్పస్ అయిపోయిందని సీఎం తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్‌లో 730 సర్వీసులు ఆన్‌లైన్‌లో లభ్యమవుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో స్మార్ట్ ఫోన్ వల్ల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరిగాయనేది తాను రుజువు చేస్తానని చెప్పారు. ఒక్కసారి 4జీ టెక్నాలజీ వచ్చిన తర్వాత ఏది అసాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రతీ పది సంవత్సరాలకు టెక్నాలజీ మారుతూనే ఉంటుందన్నారు. ప్రపంచానికి మనం టెక్నాలజీ అందించే రోజు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.బీఎస్ఎన్ఎల్ ఈ దేశానికి దశదిశ నిర్దేశించే పరిస్థితి వచ్చిందని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలను పొందిందని వెల్లడించారు. స్పేస్ సిటీలో టెక్నాలజీస్‌ను ప్రమోట్ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. దేశంలో ప్రధాన మంత్రి క్వాంటమ్ మిషన్ తీసుకొస్తే... క్వాంటమ్ కంప్యూటర్ మొదట అమరావతికి వస్తోందన్నారు. ప్రధానమంత్రి గ్రీన్ హైడ్రోజన్ తీసుకొస్తే... హైడ్రోజన్ వ్యాలీని అమరావతికి తీసుకొస్తున్నామని తెలిపారు. టెక్నాలజీని ప్రమోట్ చేయడంలో తాను ముందు వరుసలో ఉంటానని వెల్లడించారు. కార్పొరేట్ సర్వీస్, పబ్లిక్ సర్వీస్‌ల్లో 2047 కల్లా ఇండియా నెంబర్ వన్ స్థానంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇన్నోవేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## వైసీపీ హయాంలోని ఇళ్ల స్థలాలపై

## అసెంబ్లీలో వాడివేడీ చర్చ...



అమరావతి: (శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గత వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై చర్చ జరిగింది. దీనిపై నియోజకవర్గం వారిగా.. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు వారి స్వరం వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడారు.. గత సీఎం జగన్ సెంటు భూమి పేదలకు ఇచ్చి.. తన కారు గ్యారేజికి 3సెంట్లు భూమిని కేటాయించుకున్నారని ఆరోపించారు. కనిగిరి మండలంలో ఇచ్చిన సెంటు భూమి ఊరికి చివరన ఇచ్చారని గుర్తు చేశారు. జ్యోతిరావు పూలే స్కూలుకు స్థలం అడిగితే వాటర్ బాడీస్ అని ఇవ్వడానికి వీల్లేదు అన్నారని మండిపడ్డారు. కొన్ని గ్రామాల్లో ఒక సెంటు పేదలకు ఇచ్చి, మూడు సెంట్లలో వైసీపీ నాయకులు ఇళ్లు కట్టుకున్నారని మండిపడ్డారు. దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయన అసెంబ్లీలో కోరారు.అనంతరం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వైసీపీ నాయకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో మార్కాపురం పట్టణానికి 8 కిలోమీటర్లు దూరంలో ఒక లే అవుట్, 10 కిలో మీటర్లు దూరంలో మరో లేఅవుట్ వేశారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని విమర్శించారు. వైసీపీ ఇచ్చిన ఇళ్లలో స్కామ్‌లు, అవినీతి తప్ప ఏమి లేదని విమర్శించారు. వైసీపీ నాయకులు ఆ ఇళ్లను, స్థలాలను బ్లాక్‌లో అమ్ముకున్నారని ఆరోపించారు. సత్తెనపల్లిలో నివాసయోగ్యం కాని చోట సెంటు భూమి ఇచ్చారని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ధ్వజమెత్తారు. అక్కడి వారి వద్ద నిరుపయోగంగా ఉన్న భూమి తీసుకొని వేరే చోట ఇస్తారా.. అని నిలదీశారు. వైసీపీ పేదలకు ఇచ్చిన భూముల్లో రాళ్లు, రప్పలు ఉన్నాయని ఎమ్మెల్యే మాధవీ రెడ్డి మండిపడ్డారు. అవేవి చూడకుండా.. గత నాయకులు వారి స్వలాభం కోసం రిజిస్ట్రేషన్‌లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిని కఠినంగా శిక్షించి బాధితులకు ప్రత్యమ్నాయ స్థలాలు చూపాలని ఆమె కోరారు.

## ఆ దోపిడీని రికవరీ చేయాలన్న సోమిరెడ్డి...



అమరావతి, సెప్టెంబర్ 27(శ్రీచక్ర) : శాసనసభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో అక్రమ తవ్వకాలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (ఓఒం రానీఎతితీవటటఎ అప్త్రజీనిటతీజీఎనీస్త్రజీని ఖీవటటఎ) సభలో ప్రశ్నించారు. గత అసెంబ్లీలో కూడా ఈ అంశంపై మాట్లాడానని.. దోపిడీ చేసిన వారిలో కొందరు అరెస్ట్ అయ్యారని తెలిపారు. తానే ఆధారాలను అందజేసినట్లు చెప్పారు. డిసెంబర్ 7, 2023లో హైకోర్టు నుంచి డైరెక్షన్ తెచ్చారని.. వారికి రెన్యూవల్ ప్రాసెస్ చేయండి, ఇల్లీగల్ మైనింగ్‌పై చర్య తీసుకోండి అని అన్నారని గుర్తుచేశారు. డిసెంబర్ 16న తాను నిరాహార దీక్షకు కూర్చోవడంతో 17న తనపై హిజ్రాలను పంపి దీక్షను భగ్నం చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రధాని కార్యాలయానికి కూడా జీపీఎస్ లోకేషన్లు, ఎవిడెన్స్‌లు పంపించామని వెల్లడించారు. డిసెంబర్ 21న ప్రధాని ఆఫీసుకు వెళితే జనవరి 1న క్లియర్‌గా ఏపీ సెక్రటేరియట్‌కు పంపారని.. కేంద్రం ఎంటర్ అయ్యాక ఇల్లీగల్ మైనింగ్ ఆపారని చెప్పుకొచ్చారు. అయితే వందల కోట్లు జరిగిన నాటి దోపిడీని రికవరీ చేయాల్సిన అవసరం ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. అక్రమ మైనింగ్ చేసిన వారికి విక్రమ పురి యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ ఇచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసులు కూడా 13 ఏళ్లు అయిపోయిందని.... ఈ కేసులో రికవరీ చేయాలని కోరారు. రుస్తుం మైన్స్ వారికి రెన్యూవల్ చేయాలని వారిని ఆదుకోవాలని.. ఎందుకంటే ఆయన ఈ విషయంలో బాధుతుడని ఎమ్మెల్యే సోమిరెడ్డి చెప్పుకొచ్చారు.నుమును దోచేశారు: కాల్వ శ్రీనివాసులుమాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాయదుర్గం నియోజకవర్గంలో ఓబులాపురం మైనింగ్ కంపెనీ పెద్ద ఎత్తున ఇనుప ఖనిజం నిల్వ చేసిందన్నారు. పెద్ద ఎత్తున వైసీపీకి చెందిన నాయకులు ఈ ఇనుప ఖనిజాన్ని తరలించారని వార్తలు వచ్చాయని అన్నారు. 2019-24 మధ్య లక్ష మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజాన్ని అక్రమంగా తరలించారని ఆరోపించారు. దాని విలువ రూ. 30 కోట్లు ఉంటుందన్నారు. సీబీఐ సీజ్ చేసిన ఇనుమును దోచేశారని ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ మధ్య కాలంలో రెండు సార్లు సీబీఐ సీజ్ చేసిన యంత్రాలు ఎత్తుకెళ్లాలని చూశారన్నారు. అతను గతంలో ఓఎంసీకి వాహనాలు సరఫరా చేసిన వ్యక్తి అని ఈ ప్రభుత్వం కూడా నిర్ధారించిందని తెలిపారు. పట్టించి జైలులో పెడతామని చెప్పామని.. కాబట్టి ప్రభుత్వ ప్రతిష్టను కాపాడాలని మంత్రిని కోరుతున్నామన్నారు కాల్వ శ్రీనివాసులు.



## ముంచెత్తిన మూసీ..

## హైదరాబాద్ అతలాకుతలం..

హైదరాబాద్: నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మూసీ నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ గేట్లు తెరవడంతో నదిలోకి నీటి ప్రవాహం మరింత పెరిగింది. ముప్పు ప్రాంతాల వైపు రాకపోకలు నిలిపివేసి, లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వరదల వల్ల పాతబస్తీ, అంబర్‌పేట, చాదర్‌ఘాట్ నుంచి ఎంజీబీఎస్ వరకు నీరు చేరింది. ఎంజీబీఎస్ నుంచి బస్సు ప్రయాణాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ పరిస్థితి స్థానికులలో ఆందోళన కలిగిస్తోంది.హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి మూసీ నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మూసీ ఉద్ధృత ప్రవాహానికి గోల్నాకలోని అంబేద్కర్ నగర్ నీటి మునిగింది. దీంతో పలు కుటుంబాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. స్థానికులు సహాయక చర్యల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. నిన్న(శనివారం) రాత్రి నుంచి 20 కుటుంబాలు బిల్డింగ్ పైకెక్కి ఉన్నట్లు సమాచారం. బాధితుల సమాచారం తెలుసుకున్న అధికారులు, ఆఖీఈ బృందాల ద్వారా సహాయక చర్యలు మొదలుపెట్టారు. వరదల్లో చిక్కుకున్న బాధితులకు బోట్ల ద్వారా ఆహారం అందజేస్తున్నారు. అనంతరం బాధితులందరినీ రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు అధికారులు.అలాగే.. మూసీ నదిలో పెరిగిన వరద ఉద్ధృతికి పురానాపూల్ శివలఘాట్ వద్ద ఉన్న శివాలయం మునిగిపోయింది. ఆ సమయంలో దేవాలయంలో ఉన్న నలుగురు వ్యక్తులు అక్కడే చిక్కుకపోయారు. నిన్న ఒక్కసారిగా వరదరావడంతో నలుగురు ఆలయ సిబ్బంది ఆలయంలోనే ఇరుక్కుపోయారు. ఆలయంలో చిక్కుకున్న వారిని మహేందర్, రాజు, ఆకాష్, జగ్గు భాయ్‌గా అధికారులు గుర్తించారు. వారిని రక్షించేందుకు హైడ్రా, డీఆర్ఎఫ్ ఆలయం వద్దకు చేరుకున్నారు. అదే సమయంలో నీటి ప్రవాహం పెరగడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు అంతరాయం ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. వరద ప్రవాహం తగ్గిన తర్వాత వారిని రక్షించేందుకు మళ్లీ రంగంలోకి దిగనున్నారు.



## రూ.60,000 కోట్లతో అభివృద్ధి ప్రాజెక్టులు

ఝార్సుగూడ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒడిశాలోని ఝార్సుగూడ నుంచి రూ.60,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను శనివారం నాడు ప్రారంభించారు. టెలి కమ్యూనికేషన్లు, రైల్వేలు, హైయర్ ఎడ్యుకేషన్ వంటి రంగాలు ఇందులో ఉన్నాయి.దేశవ్యాప్తంగా 8 ఐఐటీ (ఎమిబ)ల విస్తరణకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ ఐఐటీల్లో వచ్చే నాలుగేళ్లలో 10,000 మంది కొత్త స్టూడెంట్లకు సీట్లు లభించనున్నాయి. గుజరాత్‌లోని సూరత్ జిల్లా ఉధనాతో బెర్హాంపూర్‌ను కలిపే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. రూ.1,400 కోట్లతో నిర్మించిన 34 కిలోమీటర్ల కోరాపుట్-బయిగూడ రైల్వే లైన్ డబ్లింగ్, 82 కిలోమీటర్ల మన్‌బార్-కొరాపుట్-గోరాపూర్ సెక్షన్‌ను ప్రధాని జాతికి అంకితం చేశారు. బీఎస్ఎన్ఎల్ స్వదేశీ టెక్నాలజీతో నిర్మించిన 97,500కు పైగా 4-జి టెలికాం టవర్స్‌ను ప్రారంభించారు. రూ.273 కోట్లతో సంబల్‌పూర్ సిటీలో నిర్మించిన 5 కిలోమీటర్ల ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు.ఒడిశాలో 2024 జూన్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ రాష్ట్రంలో ప్రధాని మంత్రి పర్యటించడం ఇది ఆరోసారి. ఝార్సుగూడలో ఏడేళ్ల తర్వాత ఆయన పర్యటించారు. చివరిసారిగా 2018 సెప్టెంబర్ 22న ఒడిశాలో రెండో కమర్షియల్ ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించేందుకు ఇక్కడికి వచ్చారు.

## ఎపి శాసనమండలి నిరవధిక వాయిదా

## పలు బిల్లులకు ఆమోదం తెలిపిన సభ

అమరావతి,సెప్టెంబర్27 ఏపీ శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది. అంతకుముందు ఆరు బిల్లులకు ఆమోదం తెలిపింది. అంతర్జాతీయ వర్సిటీ- ఏర్పాటు బిల్లు-2025ను మండలి ఆమోదించింది. న్యాయవిద్య, పరిశోధన కోసం అమరావతిలో భారత అంతర్జాతీయ వర్సిటీ- ఏర్పాటు- చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ ప్రైవేటు- వర్సిటీల (స్థాపన, క్రమబద్ధీకరణ) చట్టం-2025, ఏపీ వర్సిటీ-ల సవరణ బిల్లు-2025ను శాసనమండలి ఆమోదించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుష్టువ్యాధి అనే పదం తొలగించేందుకు చేసిన చట్టసవరణకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ వ్యవసాయభూమి చట్టం 2006 బిల్లు, ఏపీ పబ్లిక్ సర్వీసులకు నియామకాల నియంత్రణ, వేతన సరళీకరణ బిల్లు-2025, -టె-న్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయిని డిప్యూటీ- కలెక్టర్‌గా నియమించే ప్రతిపాదన కోసం చేసిన చట్టసవరణను సభ ఆమోదించింది. ఏపీ వస్తుసేవల పన్ను బిల్లు-2025కు శాసనమండలి ఆమోదం లభించింది.



# సంపాదకీయం

## లేహ్ లో ఏం జరుగుతోంది..


లేహ్‌లో జరిగిన హింసాత్మక నిరసనల నేపథ్యంలో విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆయన స్వగ్రామం ఉలే టోక్పోలో అరెస్టు చేశారు. ఇంజినీర్, ఇన్నోవేటర్, విద్యావేత్త, పర్యావరణ కార్యకర్త అయిన సోనమ్ గత ఏడాది కాలంగా వివిధ సందర్భాల్లో ఆమరణ నిరాహార దీక్ష చేశారు. లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ దిల్లీకి పాదయాత్ర కూడా చేశారు.కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ రాజధాని లేహ్‌లో యువత చేపట్టిన నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో నలుగురు చనిపోగా, 50 మందికి పైగా గాయపడ్డారు.లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని, ఆరో షెడ్యూల్ కింద రక్షణ కల్పించాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు.లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ), కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ ఈ ఆందోళనకు నాయకత్వం వహిస్తున్నాయి.కార్గిల్‌లో ముస్లింలు, లేహ్‌లో బౌద్ధులు ఎక్కువగా ఉంటారు.రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ గిరిజనుల హక్కులు, వారి గుర్తింపు, ప్రయోజనాలను రక్షిస్తుంది.తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ లేహ్ అపెక్స్ బాడీ సెప్టెంబర్ 10న నిరాహార దీక్ష ప్రారంభించింది.ఈదీక్షలో ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా పాల్గొన్నారు. బుధవారం జరిగిన హింస తర్వాత నిరాహార దీక్షను తాత్కాలికంగా నిలిపేశామని, ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయని సోనమ్ వాంగ్‌చుక్ చెప్పారు.''ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. వారికి ఓర్పు నశించింది. ఇంతమంది ఇన్ని రోజులుగా నిరాహార దీక్ష చేస్తుంటే, ప్రభుత్వం మాత్రం అక్టోబర్ 6న మాట్లాడదాం అని చెప్పడం వారికి కోపం తెప్పించింది. కానీ, పోలీసులు కాస్త సంయమనం పాటించి ఉండాల్సింది. ప్రాణనష్టం లేకుండా పోలీసులు హెచ్చరించాల్సింది. మొదట్లో పోలీసుల తప్పు లేదు. కానీ, ఆ తర్వాత వారు నిరాయుధులైన ప్రజలపై కాల్పులు జరిపారు'' అని సోనమ్ వాంగ్‌చుక్ వివరించారు. హింసకు సోనమ్ వాంగ్‌చుక్ కారణమని పేర్కొంటూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.''సోనమ్ వాంగ్‌చుక్ తన ప్రకటనల ద్వారా ప్రజల్ని రెచ్చగొట్టారు. హింస మొదలవగానే నిరాహార దీక్ష ముగించి అంబులెన్స్‌లో తన గ్రామానికి వెళ్లిపోయారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి సోనమ్ వాంగ్‌చుక్ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. లద్దాఖ్ ప్రజల ఆశయాలకు తగినంత రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది'' అని ఆ ప్రకటనలో పేర్కొంది.హోం మంత్రిత్వ శాఖ చేసిన ఈ వ్యాఖ్య గురించి సోనమ్ వాంగ్‌చుక్‌ను అడిగినప్పుడు 'ఇదేమంత ఆందోళన చెందాల్సిన విషయం కాదు' అన్నారు.''ప్రభుత్వం నా గొంతును అణచివేయాలని చూస్తోంది. బుధవారం జరిగిన దానికి నన్నే బాధ్యుడిని చేస్తోంది. ప్రభుత్వం నన్ను జైల్లో వేయచ్చు. నా స్కూల్‌కు చెందిన భూమిని తిరిగి తీసుకున్నారు. చాలా ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయి. రాజద్రోహం ఆరోపణ కూడా మోపారు. నన్ను లద్దాఖ్‌కు దూరంగా ఉంచాలనుకుంటున్నారు. అందుకే పీఎస్ఏ విధించడానికి కూడా ప్రయత్నిస్తున్నారు'' అని ఆయన బదులిచ్చారు.ఈ హింస తర్వాత సోనమ్ వాంగ్‌చుక్, పాకిస్తాన్ పర్యటన గురించి సోషల్ మీడియాలో చాలా మంది ప్రశ్నిస్తున్నారు.పాకిస్తాన్ పర్యటన గురించి ఆయన మాట్లాడుతూ, ''ఐక్యరాజ్యసమితికి సంబంధించిన పర్యావరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేను ఈ ఏడాది జనవరిలో పాకిస్తాన్ పర్యటనకు వెళ్లాను. ఆ కార్యక్రమంలో పర్యావరణానికి సంబంధించి మోదీ సాబ్ చేస్తున్న మంచి కార్యక్రమాలను మెచ్చుకున్నాను కూడా. అది చాలా మంచి కార్యక్రమం. అందులో నేను మాత్రమే కాదు, భారత్ నుంచి మరో ఆరుగురు నిపుణులు కూడా పాల్గొన్నారు. ఇది నేను రహస్యంగా చేసిన పర్యటనేమీ కాదు'' అని వివరించారు. లద్దాఖ్ ప్రజల డిమాండ్లను చాలా సున్నితత్వంతో వినాలని భారత సైన్యంలో నార్తర్న్ కమాండ్‌కు కమాండింగ్-ఇన్-చీఫ్‌గా పనిచేసిన లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) దీపేంద్ర హుడా అన్నారు.లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన కొత్తలో అక్కడి ప్రజలు ఈ నిర్ణయంపై సానుకూలంగానే ఉన్నారని, క్రమంగా ఈ నిర్ణయం తమకు అనుకూలం కాదనుకోవడం మొదలుపెట్టారని హుడా అభిప్రాయపడ్డారు.''తమ ఉద్యోగాలను బయటివాళ్లు లాక్కుంటున్నారని, తమ సంస్కృతి దెబ్బతింటోందని లద్దాఖ్ ప్రజలు భావించారు. నా అభిప్రాయం ప్రకారం లద్దాఖ్ ప్రజల డిమాండ్లు తప్పు కాదు. కానీ, వాటిని సాధించుకోవడానికి హింస సరైన మార్గం కాదు''''చైనా, పాకిస్తాన్ దేశాలతో సరిహద్దును పంచుకుంటున్న లద్దాఖ్, భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనది. చైనాతో సరిహద్దుల్లో భారత్ కొన్నేళ్లుగా ఉద్రిక్తతలు ఎదుర్కొంటోంది. ఇక పాకిస్తాన్‌తో ఉద్రిక్తత ఎప్పుడూ ఉంటుంది. భారత్ భద్రతకు లద్దాఖ్ చాలా ముఖ్యమైన ప్రాంతం'' అని జనరల్ హుడా వివరించారు.''లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇస్తామని ఎప్పుడూ చెప్పలేదు. 2019లో లద్దాఖ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసినప్పుడు ఇక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కానీ, ఇప్పుడు కోపంగా ఉన్నారు. మోసపోయినట్లుగా భావిస్తున్నారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వకపోతే మేం ఎంత బాధ పడతామో, నష్టపోయినట్లుగా భావిస్తామో ఇప్పుడు మీరు అర్థం చేసుకోవచ్చు. మేం మా డిమాండ్‌ను ప్రజాస్వామ్యయుతంగా, శాంతిపూర్వకంగా, బాధ్యతాయుత పద్ధతిలో చేస్తున్నాం'' అని లద్దాఖ్‌లో జరుగుతున్న నిరసనలపై జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు.లద్దాఖ్‌ను 2019లో కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చినప్పుడు చాలా సానుకూల వాతావరణం ఉంది. హఠాత్తుగా ఈ పరిస్థితులు ఎందుకు మారాయి?లద్దాఖ్ ప్రజలు అప్పటి పరిస్థితులను తప్పుగా అర్థం చేసుకున్నారా? అని ప్రస్తుత లద్దాఖ్ ఉద్యమం వెనుక ఉన్న ప్రధాన వ్యక్తి సోనమ్ వాంగ్‌చుక్‌ను ప్రశ్నిస్తే.''మేమెప్పుడు చట్టసభలతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాన్ని డిమాండ్ చేశాం. కశ్మీర్ తరహాలో లద్దాఖ్ కూడా శాసనసభతో కేంద్రపాలిత ప్రాంతంగా ఉంటుందని భావించాం. ఇక్కడ ఒక వ్యక్తే పాలిస్తారు. ఆయన చేతుల్లోనే సర్వాధికారాలు ఉంటాయి.

## తిరుపతి ఐఐటీలో రూ.1250 కోట్లతో అభివృద్ధి పనులను వర్చువల్ విధానంలో ప్రారంభించిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



తిరుపతి /ఏర్పేడు, సెప్టెంబర్ 27(శ్రీచక్ర): ఏర్పేడు వద్ద ఉన్న తిరుపతి ఐఐటీ నందు రూ.1250 కోట్లతో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారనీ జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు.శనివారం ఉదయం ఏర్పేడు వద్ద ఉన్న ఐఐటి క్యాంపస్ నందు పలు అభివృద్ధి పనులకు సంబందించి వర్చువల్ విధానంలో ప్రారంభం చేయుటకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం. గురుమూర్తి, ఐఐటి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు.తిరుపతి పార్లమెంట్ సభ్యులు ఎం. గురుమూర్తి మాట్లాడుతూ ఐఐటి తిరుపతి స్థిరమైన సాంకేతికతలతో కూడిన క్యాంపస్‌లలో తిరుపతి ఐ.ఐ.టి ఒకటని పేర్కొన్నారు.సెమీకండక్టర్లు మరియు శక్తి నిల్వ వంటి రంగాలలో జరుగుతున్న ముఖ్యమైన పరిశోధన కార్యకలాపాలను గూర్చి తెలిపారు. ప్రాంతీయ పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇచ్చే పరిష్కారాలను అందించడానికి ఐఐటి తిరుపతి స్థానికంగా సంబంధిత సవాళ్లను కూడా చేపట్టాలని చెప్పారు. ఐఐటిలకు, ముఖ్యంగా ఐఐటి తిరుపతికి, ఫేజ్ బి అభివృద్ధి కోసం నిధులు కేటాయించినందుకు గౌరవ ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒరిస్సా లోని జార్స్ గూడ నుండి దేశవ్యాప్తంగా 8 ఐఐటీలలో సుమారుగా 11 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారని తెలిపారు.అందులో భాగంగా తిరుపతి నందు గల ఏర్పేడు ఐఐటీలో సుమారు 1250 కోట్లతో ఫేస్ - బి పనులకు ప్రారంభం చేసారని తెలిపారు. ఈ పనులను రాబోయే నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయనున్నామని తెలిపారు. ఈ చేపట్టబోయే పనులతో ఐఐటీలో 3 అకడమిక్ బ్లాక్స్, ఒక మెగా ఇండోర్ ఆడిటోరియం, ఒక ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం,రెసిడెన్షియల్ ఫెసిలిటీస్, స్పోర్ట్స్ ఫెసిలిటీస్ రాబోతున్నాయని తెలిపారు.ప్రస్తుతం ఉన్న ఐఐటి క్యాంపస్ లో 1800 మందికి వసతి సదుపాయం ఉందని, ఈ ఫేస్- బి పనులు 2029 కల్లా పూర్తి చేయ గలిగితే మరో 2650 మంది విద్యార్థులకు వసతి కలగనుందని తెలిపారు. ప్రస్తుతం తిరుపతి ఐఐటీ నందు 8 బీటెక్ కోర్సులు, 15 ఎంటెక్ కోర్సులు,వివిధ పీహెచ్డీ కోర్సులు అందిస్తున్నారని, ఈ పనులు పూర్తయ్యేటప్పటికి మరిన్ని కోర్సులు అందుబాటులోకి రానున్నాయనీ తెలిపారు. ఫేస్-బి నందు జరగున్న పనులు 2029 కల్లా పూర్తి అయ్యి తిరుపతి ఐఐటీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని తెలిపారు. ఇందులో భాగంగా భారత ప్రధాన మంత్రి ఒరిస్సా లోని జార్జి గూడ నందు శిలాఫలకంను ప్రారంభించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు,కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విజయవాడ నుండి ఈ కార్యక్రమానికి వర్చువల్ ద్వారా పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.ఎస్. రెడ్డి, చీఫ్ ఇంజనీర్-కమ్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సిపిడబల్యూ డి మరియు ప్రాజెక్ట్ ఇన్‌చార్జ్, ఐఐటీ తిరుపతి; బ్రిగేడియర్ (డాక్టర్) కృష్ణ కుమార్, రిజిస్ట్రార్,డీన్‌లు,ఫ్యాకల్టీ,సిబ్బంది,మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సంతానలక్ష్మి అలంకరణలో శ్రీ మంచాలమ్మ



మంత్రాలయం, సెప్టెంబర్ 27,(శ్రీచక్ర): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో గ్రామ దేవత శ్రీ మంచాలమ్మ సంతానలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా శనివారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, శ్రీ మంచాలమ్మకు విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ చేసి పవిశేష పూజలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా సంతానలక్ష్మి అలంకరణలో ఉన్న శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## లోక కళ్యాణ మేళా ద్వారా అర్హులైన వీధి విక్రయదారులందరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు

### కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ





కర్నూలు, సెప్టెంబర్ 27 (శ్రీచక్ర): కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం 'ఒక కుటుంబం ఒక వ్యాపార వేత్త' లో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో శనివారం ఉదయం 11 గం. లకు "లోక కళ్యాణ మేళ" కార్యక్రమని న్యూ కౌన్సిల్ హాల్, కర్నూలు నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమము కమిషనర్ పి. విశ్వనాథ అధ్యక్షతన ప్రారంబించడం జరిగింది. ఈ కార్యక్రమములో కమిషనర్ పి. విశ్వనాథ మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలపై వివిధ శాఖలతో సమన్వయము చేసుకొని అర్హులందరికీ పథకాలను చేరవేయుటకు నిర్వహించడం జరుగుతుంది. అర్హులైన లబ్ధిదరులందరూ ఋణముల కొరకు ఆన్లైన్ చేసుకొవాలని, రుణాలు సక్రమంగా చెల్లించిన వారికీ మొదటి విడత ఇచ్చే ఋణము రూ.10000/- నుంచి రూ.15000/-, అలాగే రెండవ విడత ఇచ్చే ఋణము రూ.20000/- నుంచి రూ.25000/- పెంచడం జరిగింది అని తెలియజేసారు. ఈ కార్యక్రమములో మెప్మా పిడి జి. శ్రీనివాసులు మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులందరూ డిజిటల్ ఆర్థిక లావాదేవిలపై అవగాహనా పెంపొందించుకొని కాష్ బ్యాక్ సౌకర్యాని ఉపయోగించుకోవాలి మరియు పిఎం స్వానిది ద్వారా తీసుకునే రుణాలకు తక్కువ వడ్డీకే లభిస్తాయి మరియు సకాలంలో చెల్లిస్తే 7% వడ్డీ రాయితీ కూడా వస్తుంది. కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించిన సుమారుగా 1000 మంది కొత్త వీధి వ్యాపారస్తులను నమోదు చేయడం జరిగింది. వీరందరికీ కొత్త నిబంధనల మేరకు బ్యాంకుల ద్వారా రూ.15000/-ఋణము మంజూరు చేయడం జరుగుతుంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమము నందు లేబర్ డిపార్టుమెంటు, ఫుడ్ సేఫ్టీ డిపార్టుమెంటు, డిజిటల్ అగ్రిగేటర్, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు వివిధ బ్యాంకులకు సంబందించిన సిబ్బంది హాజరై వీధి వ్యాపారస్తులకు అమలు పరిచే కేంద్ర మరియు రాష్ట్ర పథకాలైన పీఎంజేబీ , పీఎంఎస్బీ , పీఎంజేడీ , ఈ-శ్రమ్ , ఎప్మై , క్యూఆర్ కోడ్ , ఉద్యమ రిజిస్ట్రేషన్ మొదలగు పథకాలపై అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమములు హెల్త్ డిపార్టుమెంటు వారి సహకారముతో వీధి వ్యాపారస్తులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరిక్షలు నిర్వహించి, మందులు పంపిణి చేయడం జరిగింది.ఈ రోజు కార్యక్రమములో సుమారుగా 100 కొత్త అప్లికేషన్స్ రావడం జరిగింది మరియు వివిధ బ్యాంకుల ద్వారా 30 మంది వీధి వ్యాపారస్తులకు సుమారు 8.50 లక్షలకు సంబందించిన ఋణాలు పంపిణి చేయడం జరిగినది. అలాగే 50 మంది వీధి వ్యాపారస్తులకు డిజిటల్ అగ్రిగేటర్ ద్వారా ఖీఖీ కోడ్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది.పైన తెలిపిన కార్యక్రమానికి లైన్ డిపార్టుమెంటుఅధికారులు, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు, మెప్మా సిబ్బంది మరియు పెద్ద ఎత్తున వీధి వ్యాపారస్తులు హాజరు కావడం జరిగింది.

## జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తాం

### పర్యావరణాన్ని కాపాడుకుంటూ పర్యాటకాన్ని అభివృద్ధి చేసుకుందాం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి







కర్నూలు , సెప్టెంబర్ 27 (శ్రీచక్ర): జిల్లాలో పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని విధాలా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటకదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ ఈ ఏడాది ప్రపంచ పర్యాటక దినోత్సవం థీమ్ స్థిరమైన పర్యాటకం మరియు పరివర్తన అని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూ టూరిజంను అభివృద్ధి చేసుకుందాం అని సూచించారు. జిల్లాలో రూ. 14 కోట్లతో 5 టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారన్నారు. మనకు వారసత్వంగా వచ్చిన పర్యాటక కేంద్రాలను, కొత్తగా ఏర్పాటు చేసుకునే పర్యాటక కేంద్రాలను కూడా ఎల్లపుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.. మనం ఇంకా ప్లాస్టిక్ బాటిళ్లలో ఉండే నీరు త్రాగి మన ఆరోగ్యాన్ని , పర్యావరణాన్ని పాడు చేసుకుంటున్నామని దాన్ని వెంటనే ఆపాలని, అలాగే ఇళ్లలో, కార్యాలయాల్లో ఏసీ , కరెంటు వాడకాలను తగ్గించి పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. సోలార్ పవర్ , విండ్ పవర్ వంటి వాటిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి కర్బన ఉద్గారాలు లేకుండా పర్యావరణాన్ని కాపాడుతూ, పవర్ అందించే చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి గణనీయంగా పెరుగుతోందని, తద్వారా పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ తెలిపారు. కర్నూలు జిల్లాలో వేదవతి, గుండ్రేవుల మొదలగు నీటి ప్రాజెక్టులు పూర్తి అయితే భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, అందుకోసం కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కేవలం 7% మాత్రమే అడవులు ఉన్నాయని దీన్ని 50% కి పెంచే దిశగా కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మన ప్రాంతంలో వ్యవసాయంలో అధిక శాతంలో పురుగుమందులు వాడకం జరుగుతూ ఉందని, దీనిని పూర్తిగా అరికట్టి ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పంట మార్పిడి వల్ల భూముల్లో ఉన్న సారం కోల్పోయే అవకాశం ఉండదన్నారు. మహిళలు ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే రుణాలను వినియోగించుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. జిల్లాలో 56% మాత్రమే అక్షరాస్యత ఉన్నదని, దీనిని గణనీయంగా పెంచే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆడపిల్లలను కనీసం డిగ్రీ వరకు చదివించే చర్యలు తీసుకోవాలని, ఎన్ని కష్టాలు ఉన్నప్పటికీ వారి చదువు ఎటువంటి పరిస్థితిలోనూ ఆగిపోరాదని , డిగ్రీ ఉంటేనే ఉద్యోగ అవకాశాలు ఉంటున్నాయని కావున ప్రతి ఒక్కరు డిగ్రీ పూర్తి చేసుకునే చర్యలు తీసుకొని తమ లక్ష్యాన్ని సాధించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా అందరికీ 45వ ప్రపంచ పర్యాటక దినోత్సవ శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ తెలియజేశారు.జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కొండారెడ్డి బురుజు,గోల్ గుమ్మజ్ లాంటి అద్భుతమైన కట్టడాలు ఉన్నాయని తెలిపారు. కొన్ని దేశాలు కేవలం పర్యాటకం పైనే మనుగడ సాధిస్తున్నాయని, కావున పర్యాటకాన్ని అభివృద్ధి చేసుకొని జిల్లా అభివృద్ధి చెందాలని కోరారు. టూరిజం శాఖ సలహాదారులు , టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు కళారత్న పత్తి ఓబులయ్య మాట్లాడుతూ జిల్లాలో కేతవరం , జొన్నగిరి వంటి ప్రాంతాలలో తెలుగులో శాసనాలు ఉన్నాయని, జిల్లాలో కొండారెడ్డి బురుజు తదితర అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. జిల్లా టూరిజం మరియు డివిజనల్ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్పెయిన్ దేశంలో ప్రపంచ పర్యావరణ ఆర్గనైజేషన్ 45 సంవత్సరాల కిందట ఏర్పాటు చేసుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రతి సంవత్సరం ఒక థీమ్ ప్రకారం జరుపుకోవడం జరుగుతుందని ఈ సంవత్సరం టూరిజం మరియు సస్టైనబుల్ ట్రాన్స్ఫర్మేషన్. దీని ప్రకారం పర్యావరణాన్ని కాపాడుకుంటూ పర్యాటకాన్ని అభివృద్ధి చేసుకుంటూ సుస్థిరమైన మార్గంలో పయనించడం. ఉమ్మడి జిల్లాలో ప్రకృతి పరంగా పర్యాటక ప్రదేశాలు, సాంస్కృతికపరంగా పర్యాటక ప్రదేశాలు ఉన్నవని వాటిని పర్యావరణాన్ని కాపాడుకుంటూ పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తున్నామని తద్వారా యువతకు ఉపాధి కలుగుతుందని జిల్లా అభివృద్ధి చెందుతుందని , కర్నూలు జిల్లాలో శిల్పారామంను ఏర్పాటు చేస్తున్నామని , స్థానికంగా హరిత హోటల్ ను పర్యాటకులను ఆకర్షించే విధంగా మూడు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చారిత్రక వివరాలు తెలుపుతూ చేసిన నృత్య ప్రదర్శనలు, మోహన్ బాబు చేసిన డాన్సింగ్ డాల్స్ ప్రదర్శనలు, గురవయ్యాల నృత్యం, కోలాటం ఆహుతులను అలరించాయి. జిల్లా కలెక్టర్ వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ సమావేశానికి డి ఆర్ ఓ వెంకటనారాయణమ్మ, డిస్ట్రిక్ట్ టూరిజం డివిజనల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, జడ్పి సి ఈ ఓ నాసర రెడ్డి,హౌసింగ్ పీడీ చిరంజీవి, సీఈవో సెట్కూర్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐఓ లాలెప్ప, డిఎస్ఓ రాజా రఘువీర్ , ఎస్ డి సి నాగ ప్రసూన లక్ష్మి,ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్డిసి కొండయ్య, డి ఆర్ డి ఏ పీడీ రమణారెడ్డి, సీపీవో భారతి, తహసీల్దారులు రమేష్, రవి , శ్రీనాథ్, టీజీవీ కళా క్షేత్రం కళారత్న పత్తి ఓబుళయ్య, టూరిజం శాఖ సిబ్బంది, ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ,





ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 27 (శ్రీ చక్ర):– ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక 15వ వార్డు రేషన్ షాప్ పరిధిలో ఉన్న రేషన్ కార్డు దారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసినటీడీపీ 15వ వార్డు కౌన్సిలర్ కొండాపూర్ ఇసాక్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ స్మార్ట్ డిజిటల్ కార్డులో రేషన్ కార్డుదారు పేరు, కార్డు నెంబర్, చౌక దుకాణం నెంబర్, ఫోటోతో పాటు క్యూఆర్ కోడ్ఉంటుందన్నారు. అక్టోబర్ ఒకటో తేదీ వరకు కార్డుదారులకు సచివాలయం సిబ్బంది. ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేస్తారని తెలిపారు.ఆ తర్వాత రెండో తేదీ నుండి రేషన్ షాపుల్లో రేషన్ డీలర్లు వద్దనుంచిపంపిణీప్రక్రియకూడాజరుగుతుందన్నారు. వార్డు సభ్యులు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మాత నిమజ్జన మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు, సెప్టెంబర్ 27 (శ్రీచక్ర): వచ్చే నెల 4వ తేదీ శనివారం నాడు జరిగే శ్రీ దుర్గా మాత నిమజ్జన మహోత్సవ ఏర్పాట్లను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ శనివారం పరిశీలించారు. తుంగభద్రా నది తీరంలో ఉన్న సంకల్పాగ్ నందు ప్రతి ఏటా దుర్గ మాతల విగ్రహాలను నిమజ్జనం చేస్తారు. అలాగే ఈ ఏడాది కూడా విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మాజీ రాజ్యసభ సభ్యులు తన వంతుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్మాట్లాడుతూ ప్రతి ఏడాదికి నగరంలో దుర్గామాత విగ్రహాల సంఖ్య పెరుగుతుందన్నారు. అలాగే ఈ ఏడాది కూడా వందకు పైగా విగ్రహాలు నిమజ్జనానికి తరలి రానున్నట్టు ఆయన తెలిపారు. కర్నూల్ నగర ప్రజలందరూ కుల మతాల కతీతంగా ప్రతి ఏడాది దుర్గామాత నిమజ్జనోత్సవం లో పాల్గొంటున్నారని ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో పాల్గొనాలని ఆయన కోరారు. తుంగభద్ర నదిలో నీటి ప్రవాహం ఉన్నందువలన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. నిమజ్జన మహోత్సవానికి వస్తున్న భక్తులందరికీ ముఖ్యంగా మహిళలకు, పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాలుగా ఏర్పాటు చేస్తున్నట్లుగా టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపాల్ బాబు, దాశెట్టి శ్రీనివాసులు, విట్టల్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాయన ఆశయాలు సాకారం చేసేందుకు తాను కట్టుబడి ఉన్నా

డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డిడోన్, సెప్టెంబర్ 27(శ్రీచక్ర): మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, అపార ప్రజాభిమానాన్ని సంతరించుకున్న స్వర్గీయ కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారి 24వ వర్ధంతిని పురస్కరించుకుని డోన్ పట్టణంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారి రాజకీయ పంథా, ప్రజల పట్ల ఆయనకున్న మమకారం, రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను సాకారం చేసేందుకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.



## గౌరవ డాక్టరేట్ పట్టా పొందిన ఎద్దుల అశోక్



కడప, సెప్టెంబర్ 27 (శ్రీచక్ర): శనివారం తమిళనాడులోని హోసూరు పట్టణములో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు నిర్వహించిన కాన్వకేషన్ కార్యక్రమంలో కడప జిల్లా ముద్దనూరు మండలం, శెట్టివారి పల్లి గ్రామ వాసి అశోక్ యాదవ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ – జిరాక్స్ అధినేత ఎద్దుల అశోక్ కు ఎడ్యుకేషన్ మేనేజ్మెంట్ సర్వీస్ – సోషియల్ సర్వీస్ " అను రంగంపై గౌరవ డాక్టరేట్ పట్టాను ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. తమిళనాడు మాజీ ఎమ్మెల్యే కె. ఎ. మనోకరణ్, 110 సార్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు సాధించిన కరాటే మాస్టర్ డాక్టర్ కరాటే ఏపీ శ్రీనాథ్, కర్ణాటక విశ్రాంత ఐ. ఏ. ఎస్. అధికారి బి. భీమయ్య, కర్ణాటక రిటైర్డ్ మిలటరీ ఆఫీసర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ లయన్ ఎస్. బి. చెబ్బి, 17 సార్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్ మరియు అసోసియేట్ డైరెక్టర్ ఇన్ సిల్వర్ స్క్రీన్ వరల్డ్ రికార్డ్ ట్రైనర్ డా. అరుణ్ చిన్న దురై, మరియు యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎద్దుల అశోక్ మాట్లాడుతూ, తాను ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివి, కడప జిల్లాలో అశోక్ యాదవ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ నిర్వహిస్తూ, మరియు 90 పైసలకే రెండు వైపులా జిరాక్స్ ను ఇస్తూ, స్టూడెంట్స్ ఎంతో ఉపయోగకంగా దోహద పడుతున్నారు. ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందన్నారు. తాను చేస్తున్న కృషికి ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు గుర్తించి ఎంతో ఉన్నతమైన, గౌరవప్రదమైన డాక్టరేట్ ను అందించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. డాక్టరేట్ వచ్చిన తర్వాత తన పైన ఇంకా ఎక్కువ భాధ్యత పెరిగిందన్నారు. ఇంతటి గొప్ప అవార్డు రావడానికి సహకరించిన, యూనివర్సిటీ అధికారులకు, మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## లబ్ధి దారులకు రేషన్ స్మార్ట్ కార్డు పంపిణీ



డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి డోన్, సెప్టెంబర్ 27 (శ్రీచక్ర): డోన్ పట్టణంలోని 1వ వార్డ్ కేవీఎస్ కాలనీలో శనివారం లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని పారదర్శకంగా ప్రతి అర్హులైన కుటుంబానికి అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు తమకు అందిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు ద్వారా మరింత సౌకర్యవంతమైన రీతిలో నిత్యావసర సరుకులు పొందగలమని సంతోషం వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వం నుంచి అన్యాయానికి గురైన వైసీపీ కార్యకర్తలకు డిజిటల్ బుక్ యాప్ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి





కల్లూరు, సెప్టెంబర్ 27 (శ్రీచక్ర): వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలకి అండగా నిలిచేందుకు.. డిజిటల్ బుక్ తీసుకొచ్చిన వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ. వైయస్సార్సీపి కార్యకర్తలు కోసం డిజిటల్ బుక్ యాప్ ను లాంచ్ చేసిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే ఆ సంఘటనలను డిజిటల్ బుక్ లో నమోదు చేసుకోవాలి అని కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మన కార్యకర్తల కోసం అన్యాయానికి గురైన ఏ కార్యకర్త అయిన డిజిటల్ బుక్ ను ఉపయోగించుకొని రెండు రకాలుగా డిజిటల్ బుక్ పనిచేస్తుంది మొదటిది https://db.weysrcp.com/లింక్ ను ఓపెన్ చేయగానే మొబైల్ నెంబర్ ఎంటర్ చేస్తేఓటిపి అడుగుతుంది దాన్ని ఎంటర్ చేయగానే లొకేషన్ కెమెరా పర్మిషన్ అడుగుతుంది.. అది మీరు ఇవ్వగానే మొదట మీకు జరిగిన అన్యాయం గురించి వివరాలు అడుగుతుంది. మీరు నమోదు చేయాలి. ఆ తర్వాత మీ దగ్గర ఏమైనా అన్యాయానికి సంబంధించిన ఫోటోగ్రాఫ్ ఆధారాలు ఇంకా ఏదైనా ప్రూఫ్ ఉంటే నమోదు చేయాలి. ఆ తర్వాత డిజిటల్ బుక్ లో స్టోర్ అయిపోతుంది. రెండోవ పద్ధతి.. టెలిఫోన్ నెంబర్ 040-49171718 ఈ నెంబర్ కు ఫోన్ చేస్తే వైఎస్సార్సీపీ కార్యకర్తలకు జరిగిన అన్యాయాన్ని డిజిటల్ బుక్కు ద్వారా ఫిర్యాదు చేయొచ్చు.. ఫోన్ చేసిన వెంటనే సౌండ్ వస్తుంది వెంటనే ఫిర్యాదు చేయాలనుకునేవారు తమకు జరిగిన అన్యాయం, తమ తమ ఏ నియోజకవర్గం చేస్తున్నారో చెప్పాలి. ఆ తర్వాత ఎవరిమీద కంప్లీట్ చేస్తున్నారో జరిగిన అన్యాయం ఏమిటో చెప్పాలి అని తెలిపారు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్సిపి నాయకులపై హత్యలు,దాడులతో పాటు అక్రమ కేసులు పెడుతున్నారు.. పాణ్యం నియోజవర్గంలో కార్యకర్తలను ఇబ్బందులు పెట్టారని కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు తెలిపారు..

చట్టం అందరికి ఒకేలాగా పని చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు ఒకలాగా వైయస్సార్సీపి నాయకులకు ఒకలాగా పోలీసులు ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ఎవరైనా శిక్ష అనుభవించక తప్పదు అన్నారు. రెడ్ బుక్ కు దీటుగా డిజిటల్ బుక్ పనిచేస్తుందని కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలియజేశారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని మేము అధికారంలోకి వచ్చిన తర్వాత మంచి పాలన అందిస్తామని తెలిపారు.. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చే తర్వాత తప్పు చేసిన అధికారులను వదిలిపెట్టే ప్రసక్తిలేదని వైఎస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గం పరిధిలోని మండలలా పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, అనుబంధ విభాగాల వివిధ హోదాల్లో ఉన్నవారు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీలపై కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి






కల్లూరు, సెప్టెంబర్ 27 (శ్రీచక్ర): వైయస్సార్సీపీ కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశానికి హాజరైన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూడాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో కొనసాగించారు. ఎస్సీల సంక్షేమం కోసం 67 వేల కోట్లను ఖర్చు చేసిన వ్యక్తి మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. దామోదర సంజీవయ్య పుట్టిన గడ్డలో ఎస్సీలపై కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుంది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలో పాలకొలను గ్రామంలో ఎస్సీ వర్గానికి చెందిన రమేష్ పై అక్రమ కేసులు నమోదు చేసిన ఇప్పటికి మాతో ఉన్నాడు. దళితులపై చంద్రబాబు చిన్నచూపు చూస్తున్నారు. అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు అని కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ బాబు ,కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి ,పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి,కోడుమూరు ఇంచార్జి ఆదిమూలపు సతీష్ మరియు వైఎస్ఆర్సిపిఎస్సి సెల్ కర్నూలు జిల్లా అధ్యక్షులు మరియు అనుబంధం విభాగాల ఎస్సీ భాగంలో వివిధ హోదాల్లో ఉన్నవారు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

మంత్రాలయం , సెప్టెంబర్ 27,(శ్రీచక్ర) : మండల కేంద్రమైన మంత్రాలయం లో మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు మంత్రాలయం టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజు ,సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి గోవిందు,వీఆర్ఏ నరసయ్య తో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను ఇంటింటికి వెళ్ళి లబ్ధిదారులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ రామచంద్రనగర్ కాలనీలో ఉన్న రేషన్ షాపు నెంబర్ 3 కు 574, రేషన్ షాపు నెంబర్ 34కు 534 స్మార్ట్ రేషన్ కార్డులు రావడం జరిగిందన్నారు. అలాగే సూగురు గ్రామంలో గ్రామ టీడీపీ నాయకులు ఇజ్రాయెల్ , నాగరాజు , రవికుమార్ , ముఖన్న , వీఆర్ఏ అనిల్ లు ఇంటింటికి వెళ్ళి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అధికారులు , టీడీపీ నాయకులు రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు.



## అవయవాలు దానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి : డా. సునీల్ సేపూరి



కర్నూలు, సెప్టెంబర్ 27 (శ్రీచక్ర ): సర్దార్ భగతసింగ్ 118 వ జయంతి సందర్భంగా శనివారం కర్నూలు సీసీఐ జిల్లా కార్యాలయంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) అధ్యక్షుడు శ్రీనివాసులు, కిమ్స్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన, అవయదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కిమ్స్ హాస్పిటల్ సీఈఓ డా. సునీల్ సేపూరి, రవీంద్ర విద్యా సంస్థల అధినేత పుల్లయ్య హాజరైనారు. ఈ సందర్భంగా డా. సునీల్ సేపూరి మాట్లాడుతూ రక్తదానంపై మరియు అవయవదానంపై ప్రజల్లో అవగాహన రావాల్సిన అవసరం ఉందన్నారు. కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అవయదానం కోసం పేరు నమోదు కార్యక్రమంలో విశేష స్పందన వచ్చింది. అవయదానంతో మరణించిన తర్వాత కూడా ఇతరులను బతికించే అవకాశం ఉంటుందన్నారు. అత్యాధునికమైన, సురక్షితమైన కిడ్నీ మరియు కాలేయ మార్పిడిలు 96 శాతం సక్సెస్ రేటుతో మన కిమ్స్ కర్నూలులోనే జరుగుతున్నాయన్నారు. అనంతరం ఏఐవైఎఫ్ అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ గారు చేసిన పోరాటాలు మరియు ప్రాణ త్యాగాలు స్మరించు కొంటూ యువత ఆయన్ని ఆదర్శం తీసుకోవాలన్నారు. సుమారు 150 మందికి పైగా రక్తదానం చేయడం గర్వించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునప్ప,నగర కార్యదర్శి పి. రామకృష్ణ రెడ్డి, సిపిఐ నగర సహాయ కార్యదర్శి డి.శ్రీనివాస్ రావు గారు మరియు కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



## మంత్రాలయం మండలంలో ఏకధాటిగా వర్షం..

-మాలపల్లి వంక రోడ్డు పై వర్షపు నీరు పొంగి పొర్లడంతో రాకపోకలు బంద్

-ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు

-వర్షం దాటికి దెబ్బతిన్న పత్తి పంటలు





మంత్రాలయం ,సెప్టెంబర్ 27,(శ్రీచక్ర) : మంత్రాలయం మండలంలో శుక్రవారం నుంచి శనివారం రాత్రి వరకు ఏకధాటిగా భారీగా వర్షం కురిసింది.దీంతోవంకలువాగులుఉదృతంగాప్రవహిస్తున్నాయి. మంత్రాలయం మండలంలో 99.4 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు. మండలంలో భారీగా కురిసిన వర్షానికి చేతికొచ్చిన పంట పొలాలు కూడా దెబ్బతిన్నాయి.మాల్లపల్లి వంక పొంగిపొర్లి రోడ్డుపై ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మాలపల్లి నుంచి ఎమ్మిగనూరుకు వెళ్ళు వాహనాలు,రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.అలాగే మండలంలో కురిసిన భారీ వర్షాలకు పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నాయి పత్తి పంట కోతకు వచ్చింది. పత్తి వర్షానికి తడిసి ముద్దయింది. దీంతో రైతులకు తీవ్ర నష్టం కలిగింది. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని రైతులు వాపోయారు.

## త్వరలోనే రోడ్డు మరమ్మతు పనులు చేపడతాం..... రాఘవేంద్ర రెడ్డి



పెద్దకడబూరు,సెప్టెంబర్ 27, ( శ్రీ చక్ర ): గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు నాగలాపురం,సింగరాజన హళ్లి గ్రామాలకు వెళ్లే మెయిన్ రహదారి పూర్తిస్థాయిలో దెబ్బతింది. దీంతో శనివారం మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి, మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణారెడ్డి కలసి వర్షాలకు దెబ్బతిన్న నాగలాపురం,సింగరాజునహళ్లి మెయిన్ రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుస్తున్న భారీ వర్షాలకు పూర్తిస్థాయిలో మెయిన్ రహదారి కోతకు గురైందని, దీంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని త్వరలోనే మరమ్మత్తు పనులు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం, పెద్ద కడుబూరు మండల అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, గవిగట్టు మల్లికార్జున,రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని సైకో అనడం హాస్యాస్పదం..,

### వైసిపి నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి...,

కోట సెప్టెంబర్ 27 (శ్రీ చక్ర): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సైకో రెడ్డి అని సంభోదించడం హాస్యాస్పదంగా ఉందని వైసీపీ యువ నాయకులు చిల్లకూరు. సాయి ప్రసాద్ రెడ్డి అన్నారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశంలో వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడడం అందరికీ తెలిసిందే.అయితే ఈ వ్యాఖ్యలు పై స్పందిస్తూ శనివారం చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డిని సైకో రెడ్డి అనే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని అన్నారు. అంతేకాకుండా గతంలో నందమూరి బాలకృష్ణ నివాసంలో గన్ ఫైరింగ్ విషయంలో (రాజకీయం చేయకుండా)తమ తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బాలకృష్ణకు చేసిన సాయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.అదే విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బసవతారక ఆసుపత్రికి రావాల్సిన బకాయిలను సకాలంలో అందించిన విషయాన్ని కూడా స్మరించుకోవాలన్నారు.అలాగే కార్యకర్తలు,అభిమానుల పట్ల పిచ్చిపిచ్చిగా మాట్లాడుతూ వాళ్లపై దాడులు చేసే నందమూరి బాలకృష్ణ నిరంతరం ప్రజల చెంతనే ఉండే వైయస్ జగన్మోహన్ రెడ్డిని సైకో రెడ్డి అనడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు.ఇప్పటికైనా నందమూరి బాలకృష్ణ వైఎస్ జగన్మోహన్ రెడ్డికి క్షమాపణ చెప్పాలన్నారు.

# లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ








పెద్దకడబూరు, సెప్టెంబర్ 27, ( శ్రీ చక్ర): మండల పరిధిలోని బసలదొడ్డి, కల్లుకుంట,పెద్దకడబూరు తదితర గ్రామాల్లో శనివారం టిడిపి తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు బసలదొడ్డి మల్లికార్జున,తహశీల్దార్ గీత ప్రియదర్శిని లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు దాదాపు మండలానికి 18 వేలకు పైగా స్మార్ట్ కార్డులు మంజూరయ్యాయని, ఎలాంటి రుసుము లేకుండా లబ్ధిదారులకు వంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బసలదొడ్డి నాయకులు వీరేష్,అంజనేయ,అయ్యప్ప, జెట్టే హనుమంతు , గవి గట్టు హనుమంతు, కల్లుకుంట నాయకులు సర్దార్ భాష,సంజీవయ్య, బీటీ నాయుడు,నరసప్ప, పెద్దకడబూరు సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు మల్లికార్జున, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేమిరెడ్డి దంపతుల గొప్ప మనసు

శ్రీవారి సేవకులైన టీటీడీ ఉద్యోగులకు వస్త్ర బహుకరణ

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏటా వస్త్రాలు అందిస్తున్న వేమిరెడ్డి దంపతులు

దాతృత్వం పరంగా వేమిరెడ్డి కుటుంబం ఎప్పుడూ ముందుంటుంది:టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు







తిరుమల,సెప్టెంబర్ 27 (శ్రీచక్ర) :టిటిడి సిబ్బందికి వస్త్ర వితరణ చేసి మరో సారి వేమిరెడ్డి దంపతులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి సేవలో పాల్గొంటున్న వేలమంది తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డివస్త్ర బహుకరణ చేశారు. శనివారం ఎంపీ వేమిరెడ్డి దంపతులు.. టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు గారి చేతుల మీదుగా టీటీడీ సిబ్బంది, వేద పండితులు, వాహన బేరర్స్, అర్చకులు, లడ్డూ పోటు వర్కర్స్, కల్యాణకట్టలో విధులు నిర్వహించే సిబ్బంది, అలాగే బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటున్న ఇతర విభాగాల సిబ్బందికి వారు వస్త్రాలు అందించారు. తమ సేవలు గుర్తించి ఏటా వస్త్ర బహుకరణ నిర్వహిస్తున్న వేమిరెడ్డి దంపతులకు ఆయా విభాగాల ఉద్యోగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు మాట్లాడుతూ.. గత 6 సంవత్సరాలుగా టీటీడీ ఉద్యోగులకు వస్త్ర బహుకరణ నిర్వహిస్తున్నామని చెప్పారు. స్వామివారికి సేవలు చేసే వారికి సేవ చేయడం చాలా సంతోషంగా ఉంటుందన్నారు. అందుకే వేద పండితులు, వాహన బేరర్స్, అర్చకులు వంటి వివిధ విభాగాల సిబ్బందికి వస్త్ర బహుకరణ చేపట్టామన్నారు.శ్రీవారి ఆలయంలో వివిధ సేవలు చేసే సిబ్బందిని గుర్తించి ఎంతో గొప్ప మనసుతో వస్త్ర బహుకరణ చేపట్టిన వేమిరెడ్డి దంపతులకు టీటీడీ ఛైర్మెన్ బిఆర్ నాయుడు గారు అభినందనలు తెలియ జేశారు. బ్రహ్మోత్సవాలు అంటే పండుగ వాతావరణమని, ఇలాంటి వాతావరణంలో కొత్త బట్టలు పెట్టడం హర్షణీయమన్నారు. దాతృత్వం పరంగా వేమిరెడ్డి కుటుంబం ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. వేంకటేశ్వరస్వామివారి పట్ల అచంచలమైన భక్తి విశ్వాసాలు కలిగి ఉన్న వేమిరెడ్డి దంపతులకు శ్రీవారి ఆశీసులు ఎప్పుడూ ఉంటాయని ఆకాంక్షించారు. అనంతరం సిబ్బందికి వస్త్ర బహుకరణ నిర్వహించారు.కార్యక్రమంలో టీటీడీ ఉద్యోగులు,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధగిరిలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్






కాజులూరు, సెప్టెంబర్ 27( శ్రీచక్ర) గొల్లపాలెం పి హెచ్ సి పరిధిలోని స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా జగన్నాధగిరి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వర్ధ వైద్య శిబిరము నిర్వహించారు ..ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కొటాని అచ్చుతాంబ అరుణ శ్రీనివాసరావు, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు కోప్పన లక్ష్మి ప్రారంబించారు. ఈ మేరకు శనివారం కార్యక్రమం కాజులూరు మండలం జగన్నాదగి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా శిబిరంలో చెవి గొంతు ముక్కు వైద్య నిపుణులు డాక్టర్ అనన్య వైద్య సేవలు అందించారు .అరలాగే ఈ శిబిరంలో 130 మందికి వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పోషకాహార శిబిరం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతాలు ,పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఆరోగ్య సేవలు అందించిన ఆశా కార్యకర్తలు ఎం మరియమ్మ, ఎల్. మంగతాయారులను ఎంపీటీసీ సభ్యురాలు కోప్పన లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ కోటని గణేష్ , పైడికొండల రాజు , నల్లా వసంత , యాళ్ల సత్తిబాబు , యాళ్ల శంకర్ , గంపల సుబ్బారావు , అమలాకంటి సత్తిబాబు , .దవులూరి సురేష్ ,కాజువతి రామకృష్ణ , సూపెర్వైసర్ సి హెచ్ సూర్యారావు , సుజాత, వాసవి, దుర్గ, హెల్త్ అసిస్టెంట్ లు నరాల రాజారావు ,డి.సత్తి బాబు .శ్రీనివాసు , వెంకటేశ్వర రావు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, పారామెడికల్ సిబ్బంది 104 సిబ్బంది , ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గున్నారు ఈ వైద్య శిబిరం లలో ఎన్సిడి స్క్రీనింగ్ , క్యాన్సర్, స్క్రీనింగ్ ఎం సి హెచ్ సేవలు ఇమ్యూనిజషన్‌అనేమియా స్క్రీనింగ్,పోషణ అవగాహనా కార్యక్రమం తోపాటు టీబిస్క్రీనింగ్,రక్తదానం అవగాహనా తదితరు కార్యక్రమాలు నిర్వహిచారు.

## ఏడుగురు మెగా డిఎస్సీ విజేతలకు ఘన సత్కారం

ల.కాజులూరు, సెప్టెంబర్ 27( శ్రీచక్ర)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపాలెం పూర్వ విద్యార్థులు 7 గురు మెగా డిఎస్సీలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా వీరిని ఘనంగా సత్కరించారు. ఈమేరకు శనివారం గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక తోపాటు పలువురు ఈ సత్కారం చేసారు. వీరిలో పిఇటి చింతలక్రింద శ్రీనివాస్ రావు ,పోతురాజు శ్రీను , వనుం తనుజ్ కుమార్ ,ఓలేటి మైథిలి,మసాబత్తుల శ్రీనుబాబు , పోతురాజు వెంకటేష్ బాబు ,దేగల రవళిలను గొల్లపాలెం ఉన్నత పాఠశాలకి ఆహ్వానించి పీడీ జి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రసన్న మౌనిక మాట్లాడుతూ వీరంతా డీఎస్సీలో విజయం సాధించడం తమ గ్రామానికి గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గొల్లపాలెం సొసైట్ చైర్మన్ అంగర కృష్ణ, ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరి వాసు రెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముర్రే శివ శంకర్, దీవెన మెడికల్స్ వెంకన్న బాబు, టీడీపీ యూత్ అధ్యక్షులు వెంకట రమణ, వనమాడి శ్రీను, గొల్లపల్లి చిన్న, కె. రాజ్, పిల్లారి శెట్టి రాంబాబు, నల్లం నాగేశ్వరావు, తాతారావు, చిన్న. పూర్వ విద్యార్థులు, ఎన్ సి సి క్యాడేట్స్, క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైద్య కళాశాలు ప్రయివేటీ కరణపై ఆర్డిఓకి వినతి పత్రం.



రామచంద్రపురం, సెప్టెంబర్ 27( శ్రీచక్ర)రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు టెండర్ నోటిఫికేషన్ ను కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని దానిని విరమించుకోవాలని వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ఆర్డిఓ కార్యాలయంలో 23వ వార్డ్ కౌన్సిలర్, పార్టీ చీఫ్ విప్ సాయి ప్రసాద్ వాడ్రేవు మండపేట నియోజకవర్గం లీగల్ సెల్ చైర్మన్ బొడ్డపాటి సురేష్ ఒక వినతి పత్రం అందజేశారు.ఈమేరకు శనివారం వీరు మాట్లాడుతూ పీపీపీ మోడల్ అంటే ముమ్మాటికి ప్రవేటీకరణే అనిఇలా చేయడం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుంది. రూ.8,000 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను కేవలం రూ. 5వేలకే సంవత్సరానికి ప్రవేటు సంస్థలకు లీజుకు ఇవ్వడం ద్వారా ప్రజల ఆస్తులను దోచుకుంటున్నారని పేర్కొన్నారు.. కమీషన్ల కోసం మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అమ్మేస్తుందని ఆరోపించారు .ప్రవేటు వైద్య కళాశాలలో అన్నీ అవకతవకలే జరుగుతున్నాయని వీటితో పాటు వినతిపత్రంలో పలు అంశాలు చేర్చి అందజేశారు.

## మారుజాతి కలప ప్లాంటేషన్ సందర్శించిన జిల్లా అటవీశాఖ అధికారి ( డి ఫ్ ఓ జి .సతీష్)

జీలుగుమిల్లి సెప్టెంబరు 27 ( శ్రీ చక్ర)ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని పి . అంకంపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో గల మారుజాతి ప్లాంటేషన్ ను జిల్లా అటవీ శాఖ అధికారి. జి సతీష్ సందర్శించి తనిఖీ చేశారు . అనంతరం మారుజాతి మొక్కల ప్లాంటేషన్ పెంపకం యొక్క వివరాలు వాటిని పరిరక్షించే విధానం అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దుర్గా కుమార్ బాబు. ఎఫ్ ఎస్ ఓ . కే .రాంబాబు. ఎఫ్ బి ఓ. జి. మారిస్. అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# పవన్ కు శత్రువులే... మిత్రులు

కాకినాడ, సెప్టెంబర్ 27,జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు మిత్రుల్లోనే శత్రువులు ఉన్నారు. ఆయన రాజకీయంగా ఎదగలేని వారు ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు తన సొంత నియోజకర్గం పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ మత్స్యకారుల ఆందోళన వెనక అదృశ్యశక్తి ఉన్నారన్న ప్రచారం జరుగుతుంది. పిఠాపురం నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా వెంటనే ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ స్పందిస్తారు. అయితే ఆయన ఉప ముఖ్యమంత్రి కావడంతో నియోజకవర్గంలో తక్కువగానే పర్యటిస్తుంటారు. తనకు బదులు ఫైవ్ మెన్ కమిటీని నియమించిన జనసేనాని టీడీపీ, జనసేన పార్టీలో గ్రూపు విభేదాలకు చెక్ పెట్టేందుకు ప్రయత్నించారు. అయితే తాజాగా ఉప్పాడ తీరంలో మత్స్యకారులు రోడ్డెక్కడం వెనక టీడీపీ నేతల ప్రమేయం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు సమస్య ఏంటంటే.. తీరప్రాంతంలో రసాయన పరిశ్రమల వల్ల ఉప్పాడ తీరంలో మత్స్యసంపదను కోల్పోతున్నామని మత్స్యకారులు రసాయన పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్య జలాలతో మత్స్య సంపద కనుమరుగవుతుందనిఅంటున్నారు. తమకు నష్ట పరిహారం చెల్లించాలని, పవన్ కల్యాణ్ వచ్చేంత వరకూ తాము ఆందోళన విరమించే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. అయితే వచ్చే నెలపదో తేదీన తాను వచ్చి కలుస్తానని పవన్ కల్యాణ్ హామీ ఇవ్వడంతో వారు తాత్కాలికంగా ఆందోళనను విరమించినప్పటికీ ఈ ఆందోళనలు మత్స్యకారులు చేయడానికి వెనక ఒక టీడీపీ నేత ప్రమేయం ఉందని జనసేన నేతలు అనుమానిస్తున్నారు. ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ కు చేరవేసినట్లు తెలిసింది. పవన్ కల్యాణ్ పర్యావరణ, కాలుష్య నియంత్రణ వంటి విభాగాలకు మత్రి కావడంతో ఆయనను లక్ష్యంగా చేసుకుని ఈ ఆందోళనలకు మత్స్యకారులను ఆ టీడీపీ నేత రెచ్చగొట్టారంటున్నారు. దీనిపై పవన్ కల్యాణ్ సీరియస్ గానే ఉన్నట్లు కనిపిస్తుంది... తనపై ఉన్న ఆగ్రహంతో పాటు జనసేన ను బలహీనం చేయాలన్న ఆలోచనతో మాజీ ఎమ్మెల్యే ఎస్ఎస్ఎన్ వర్మ వర్గీయులు ఈ ఆందోళనల వెనక ఉన్నారని జనసేన నేతలు భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ ను డీ ఫేమ్ చేయడానికి పిఠాపురం నియోజకవర్గంలో వర్మ అనుచరులు ఈ రకమైన స్ట్రాటజీని ప్లే చేస్తున్నారంటున్నారు. ఈ విషయం తెలిసిన పవన్ కల్యాణ్ తాను నేరుగా వచ్చి సమావేశం అవ్వడమే కాకుండా కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీస్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్ తో కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# దశమి నాటికి అమరావతి

## సర్కార్ భవనం... ఓపెనింగ్
## 6 ఎకరాలు... 160 కోట్లు..!

విజయవాడ, సెప్టెంబర్ 27,ఎట్టకేలకు అమరావతిలో తొలి బిల్డింగ్ రెడీ అయింది. ఎంతవరకు కార్యకలాపాలు సాగిస్తున్న బిల్డింగ్స్ అన్నీ కూడా తాత్కాలిక రాజధానిలో భాగమే. దీనిపైన కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు విమర్శలు ఎదుర్కొంటూ వచ్చింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక గత అనుభవాల దృష్ట్యా రాజధాని పనులను వేగవంతం చేసింది. అందులో భాగంగా అమరావతిలో మొట్టమొదటి శాశ్వత కార్యాలయం రెడీ అయింది. అమరావతి పనులను సమీక్షించే సీఆర్డీఏ కార్యాలయ భవనంగా సీడ్ యాక్సిస్ రోడ్ లో రాయపూడి వద్ద సీఆర్డీఏ బిల్డింగ్ ని గ్రాండ్ గా కట్టారు బిల్డింగ్ని ఉ+7 మోడల్లో కట్టారు. బిల్డింగ్ ని బయటి నుంచి చూసే వాళ్లకు అమరావతి ని గుర్తు చేసేలా “ం” అనే అక్షరం కనిపించేలా డిజైన్ చేశారు.దీనిలో మొదటి అంతస్తులో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటుంది. ఇక్కడి నుంచే అమరావతి రాజధాని పనుల సమీక్ష, పొల్యూషన్ కంట్రోల్, వర్షపు నీటిని పంప్ చేయడం వంటి పనులను సూపర్వైజ్ చేస్తుంటారు. రెండు మూడు నాలుగు అంతస్తులను సీఆర్డీఏ సిబ్బంది, అధికారులు వాడుకుం టారు. 5,6 అంతస్తులను అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంగా వాడుకోబోతుంది. అమరావ తిలో ఎలాంటి సంస్థలు రావాలి, రాజధాని అభివృద్ధి వంటి అంశాలను ఈ సంస్థ మానిటరింగ్ చేస్తుంది. ఇక ఏడో అంతస్తులో మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ మినిస్టర్ కార్యాలయం ఉంటుంది. ప్రస్తుతం ఆ శాఖకు మంత్రి నారాయణ. పూర్తిస్థాయిలో రాజధాని నిర్మాణం, అభివృద్ధి పనులు ఆయన ఆధ్వర్యంలో జరుగుతున్నాయి కాబట్టి ఆయన కార్యాలయం కూడా బిల్డింగ్ లోనే ఉండాలని ముఖ్యమంత్రి సూచించడంతో తన ఆఫీసు కూడా ఇక్కడే ఏర్పాటు చేసుకున్నారు. ఈ బిల్డింగ్ టెర్రస్ పై ఉద్యోగుల కోసం జిమ్, కేఫ్ వంటి ఏర్పాట్లు చేసారు. అమరావతి రాజధానిలో మొట్టమొదటి బిల్డింగ్ గా నిలిచిపోయే సీఆర్డీఏ భవంతిని వరల్డ్ క్లాస్ టెక్నాలజీ తో నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్ లో పూర్తిగా మోడరన్ గా ఉండే రిసెప్షన్, బిల్డింగ్ పైకి వెళ్లడానికి ఐదు లిఫ్టులు, ఫైర్ ఎగ్జిట్, వృత్తాకారంలో ఉండే స్టెప్స్, సెంట్రలైజ్డ్ ఏసి, ఎటు చూసినా అద్భుతంగా వెలుగుతూ ఉండే లైట్స్ లాంటి ఏర్పాట్లు దీనిలో ఉన్నాయి.నిజానికి ఈ బిల్డింగ్ నిర్మాణం కోసం 2014-19 కాలంలోనే అప్పటి కూటమి ప్రభుత్వం ప్లాన్ రెడీ చేసింది. కానీ మధ్యలో ప్రభుత్వం మారడం, అమరావతి పనులు వెనక పడడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇప్పుడు కూటమి మళ్ళీ అధికారం లోకి రావడంతో బిల్డింగ్ నిర్మాణాన్నీ వేగంగా పూర్తి చేశారు. దీనికోసం 6 ఎకరాలు కేటాయించగా దానిలో 3.62 ఎకరాల్లో బిల్డింగ్ ఉండబోతోంది. మిగిలిన 2.51 ఎకరాల్లో పార్కింగ్, గ్రీనరీ ఏర్పాట్లు చేశారు. బిల్డింగ్ నిర్మాణం కోసం టెండర్లు పిలిచినప్పుడు 160 కోట్లతో కేపీసీ సంస్థ ఈ ప్రాజెక్టును చేజిక్కించుకుంది.బిల్డింగ్ ప్రారంభోత్సవం ఎప్పుడో జరిగిపోయి ఉండాల్సింది. అయితే వర్షాల కారణంగా బ్యూటిఫికేషన్ పనులు లేట్ అయ్యాయి. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి అక్టోబర్ 2న గాని లేదా అదే నెలలో మరో తేదీని గాని తేదీన గానీ బిల్డింగ్ ని ప్రారంభించబోతుంది కూటమి ప్రభుత్వం.

# గర్భిణీలు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవాలి.శారదా నర్సింగ్ హోమ్ గైనకాలజిస్ట్ శ్రావ్య





రామచంద్రపురం, సెప్టెంబర్ 27( శ్రీచక్ర)గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా పోషకాహారం గల ఆహార పదార్థాలను తీసుకోవాలని రామచంద్రపురం శారద నర్సింగ్ హోమ్ గైనకాలజిస్ట్ శ్రావ్యా సూచించారు. శనివారంయనమదల గ్రామంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో రామచంద్రపురం శారద నర్సింగ్ హోమ్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రావ్య పాల్గొని గ్రామములోని అంగన్వాడి సెంటర్ నుండి పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు అందించే పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని, అలాగే ఆకుకూరలు ములగాకు, కరివేపాకు, గోంగూర మొదలగు వాటిలో ఐరన్ ఎక్కువగా ఉంటుందని, అందువల్ల రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా చెకప్ లు చేయించుకోవాలని, ధనుర్వాతం రాకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ పంపన వెంకటరమణ మాట్లాడుతూ యనమదల గ్రామంలో ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అందువలన వ్యాధులను త్వరగా గుర్తించి చికిత్స పొందవచ్చునని తెలిపారు.కూటమి నాయకులు నిమ్మగడ్డ విజయ్ మాట్లాడుతూ కుటుంబంలోని స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం శక్తివంతంగా ఉండి అభివృద్ధి చెందుతుందని, స్త్రీలను ప్రత్యేకంగా పరీక్షించుటకు ఇక్కడ గైనకాలజిస్ట్ సేవలు వినియోగించుకోవాలని , బిపి , షుగర్ , హిమోగ్లోబిన్ వంటి పరీక్షలు, అనుమానిత క్యాన్సర్ పరీక్షలు ఇక్కడ నిర్వహిస్తారని తెలిపారు. విత్తనాల వెంకటరమణ మాజీ ఎంపీటీసీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.కూటమి నాయకులు నాగిరెడ్డి సతీష్ , ఆరోగ్య సేవలు అందిస్తున్న డాక్టర్ శ్రావ్యని, గ్రామ సర్పంచ్ కూటమి నాయకులను ,హెల్త్ అసిస్టెంట్లు లను, డివిజనల్ సూపర్వైజర్ ని ఘనంగా సత్కరించారు .అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుణ్ణం కృష్ణమూర్తి, కోటి ఏడుకొండలు , శ్రీకృష్ణ తదితరనాయకులు , డివిజన్ సూపర్వైజర్ జి కమల్ శేషు, సెక్రటరీ భాస్కరరావు, సూపర్వైజర్లు డి వైకుంఠ రావు, ఈ రత్నం , ఏఎన్ఎం సుధారాణి, హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్ ,శ్రీనివాస్ మరియు ఆరోగ్య సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు సాధనకోసం” గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు

రామచంద్రపురం, సెప్టెంబర్ 27( శ్రీచక్ర)తమ సమస్యలు సాధనకోసం రామచంద్రపురం పట్టణం లో స్థానిక మహాత్మ గాంధీ, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ లకు సచివాలయం ఉద్యోగులు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంలు సమర్పించారు. ఈనెల 23 వ తేదీ నుండి వివిధ దశాలలో అనేక ఉద్యమాలు చేస్తున్నామని, వాలంటీర్ల స్థాయి సర్వేల నుండి మినహా ఇంపు ఇవ్వాలని, తదితర కోర్కెలు పరిస్కారానికి రాష్ట్ర జేఏసీ నాయకులను రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి పరిష్కరించాలని కోరుతూ ఈమేరకు శనివారం మహాత్మ గాంధీ, అంబేద్కర్ లు కళలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపన లక్ష్యాలకు అనుగుణంగా సచివాలయం ఉద్యోగులు పనిచేస్తున్నామని తెలియచేస్తూ ఓ...మహాత్ములారా మీరన్నా ప్రభుత్వానికి తెలియచేయండి మాకు న్యాయం జరిగేలా చూడండి అంటూ వినతిపత్రాలు అందించారు. ఈ




కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మరియు గౌరవ అధ్యక్షులు మద్దాల బాపూజీ, చైర్మన్ విత్తనాల హరి కృష్ణ, వైస్ చైర్మన్ పులగం రామారెడ్డి, కన్వీనర్ రుద్రాక్షుల దుర్గా ప్రసాద్, కో-కన్వీనర్ చోళ్లంగి సత్యనారాయణ , ఎమ్. గంగరాజు, గుబ్బల సూరిబాబు, సుందరపల్లి రాంబాబు, డివిటి రమణ, సత్యవాణి, సుమ,సమీరా, మహేశ్వరీ,శివ రామకృష్ణ, శ్రీనివాస్,తేజ, సత్యనారాయణ తదితరులు పాల్గున్నారు.

# కాకాణిలో కొత్త జోష్



నెల్లూరు, సెప్టెంబర్ 27, తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలన్నీ ఒక ఎత్తు అయితే.. నెల్లూరు జిల్లా రాజకీయాలు మరొక ఎత్తుగా ఉంటాయి. ఇక్కడ ఎప్పుడూ ఏదో ఒక అంశం హాట్ టాపిక్ గా మారుతూనే ఉంటుంది. ఒక్కో రోజు ఒక్కో వివాదం తెరపైకి వచ్చి రాజకీయ చర్చకు దారితీస్తూ ఉంటుంది. అలాంటి జిల్లాలో ప్రస్తుతం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వ్యవహారం సరికొత్తగా మారింది. జైలుకెళ్ళి వచ్చాక ఆయనలో కొత్త జోష్ కనిపిస్తోంది. వైసీపీ ఏర్పడ్డాక జగన్మోహన్ రెడ్డితో కలిసి కొనసాగుతున్న వారిలో కాకాణి గోవర్ధన్ రెడ్డి కూడా ఒకరు. ఆనం కుటుంబానికి సన్నిహితంగా ఉండే కాకాణి, జిల్లా పరిషత్ చైర్మన్ గా నెల్లూరులో మంచి పేరే తెచ్చుకున్నారు. ఒక దశలో ఆనం కుటుంబానికి కాకాణికి మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయి. ఆ సమయంలోనే ఆయన వైసీపీ గూటికి చేరారు. వైసిపి నెల్లూరు జిల్లా కన్వీనర్ గా ఎక్కువ కాలం పని చేస్తూ పార్టీని భుజ స్కందాలపై వేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డికి ఉన్న ముఖ్య అనుచరుల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి కూడా ఒకరు. 2014, 19లో సర్వేపల్లి నుంచి వరుస విజయాలు. 2014లో, 2019లో రెండుసార్లు సర్వేపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు కాకాణి. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక మంత్రివర్గ విస్తరణలో కాకాణి గోవర్ధన్ రెడ్డికి మంత్రిగా అవకాశం ఇచ్చారు నాటి సీఎం జగన్. మంత్రిగా కాకాణి బాధ్యతలు తీసుకున్న తర్వాత అంతకుముందు కంటే ఎక్కువ బాబు. లోకేష్, పవన్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రత్యేకించి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై లెక్క లేనన్ని కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కాకాణి అవినీతి వెలుగులోకి. 2024 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం కుప్ప కూలింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ అవినీతిపై దృష్టి సారించారు. అందులో భాగంగా వరదాపురం వైట్ క్వార్ట్జ్ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డి పాత్రపై ఆరా తీశారు. కేసులు నమోదు చేశారు. ఈ కేసులో నెల్లూరు సెంట్రల్ జైల్లో రిమాండ్ కి వెళ్లారు కాకాణి. గతంలో ఉన్న 8 కేసుల్లో విచారణ చేపట్టి వాటిల్లోనూ రిమాండ్లు విధిస్తూ వచ్చారు. ఏకంగా 86 రోజులపాటు నెల్లూరు సెంట్రల్ జైల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి రిమాండ్ ఖైదిగా ఉన్నారు. ఇటీవల ఆయనకు అన్ని కేసుల్లోనూ వరుసగా ఊరట లభించి బెయిల్ ఇచ్చింది హైకోర్టు. మీడియాతో మాట్లాడొద్దు, నెల్లూరుకు రావద్దన్న షరతులు. వివిధ కేసుల్లో పిటి వారెంట్లు ఇచ్చిన సమయంలో విచారణ నిమిత్తం ఆయన జైలు నుంచి బయటికి వచ్చిన ప్రతి సందర్భంలోనూ చిరునవ్వు నవ్వుతూ తనకోసం వచ్చిన నాయకులకు, చేతులు ఊపుతూ వెళ్లేవారు కాకాణి. ఈ క్రమంలో హైకోర్టు బెయిల్ ఇచ్చాక కొన్ని షరతులు విధించింది. కేసుల గురించి మీడియా ఎదుట మాట్లాడకూడదని, నెల్లూరు జిల్లాలో అడుగు పెట్టకూడదని, ప్రతి ఆదివారం విచారణాధికారి ఎదుట హాజరుకావాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో జైలు నుంచి విడుదలైన వెంటనే కాకాణి తాడేపల్లికి వెళ్లిపోయారు. అయితే అంతకుముందు జైలు వద్ద మీడియాతో గట్టిగానే మాట్లాడారు. పలు కేసులు గురించి కూడా ప్రస్తావించారు. ఇక అక్కడి నుంచి అమరావతికి వెళ్లాక హైకోర్టు ఇచ్చిన షరతులపై తిరిగి కోర్టులో పిల్ వేయగా నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టకూడదనే నిబంధన పై స్టే విధించింది కోర్టు.. మాజీ ఎమ్మెల్యే సతీమణికి పరమార్శ. తిరిగి నెల్లూరుకు వచ్చిన కాకాణి మొదట కావలి నియోజకవర్గం వెళ్లారు. అక్కడి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి పై వివిధ కేసులు నమోదైన నేపథ్యంలో ఆయన సతీమణి ఆదిలక్ష్మిని పరామర్శించారు. స్థానిక నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని, ప్రతి అధికారినీ గుర్తించుకుంటామని, ఖచ్చితంగా తమ ప్రభుత్వం 2029 లో వస్తుందని అన్నారు. తాము పవర్ లోకి వచ్చాక అందరి కథలూ తెలుస్తామంటూ హెచ్చరికలు జారీ చేశారు. తర్వాత నెల్లూరు లోని తన నివాసానికి వచ్చిన కాకాణిని జిల్లాకి చెందిన వైసిపి నేతలు వరుసగా కలిశారు. మాజీ మంత్రి అనిల్ తో పాటు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వంటి ముఖ్య నేతలు కాకాణితో భేటీ అయ్యారు. భవిష్యత్తు కార్యాచరణ, జిల్లాలో వైసీపీని ముందుకు తీసుకెళ్లడం తదితర అంశాలపై కాకాణితో చర్చించారు. ఆ తర్వాత తిరిగి మళ్లీ మీడియాతో మాట్లాడిన కాకాణిలో నూతన ఉత్సాహం కనిపించింది. పక్క రోజు తన కుమార్తె పూజిత రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మాజీ సీఎం జగన్ తో తాడేపల్లిలో భేటీ అయ్యారు. తాజాగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు పోలీసుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసారని, ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ నెల్లూరు వేదయపాలెం పోలీస్ స్టేషన్లో జిల్లాకు చెందిన వైసీపీ ముఖ్య నేతలు తో కలిసి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం కాకాణి గోవర్ధన్ రెడ్డి వైసీపీ లో రాష్ట్ర నాయకత్వంలో కీలక నేతగా మారాలని ప్రయత్నం చేస్తున్నారనేది జిల్లా వ్యాప్తంగా జోరుగా జరుగుతోన్న చర్చ. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వల్లభనేని వంశీతోపాటు అనేకమంది వైసీపీ నేతలు జైలుకి వెళ్లి వచ్చారు. జైలుకెళ్ళి వచ్చాక ఆ నేతలు దాదాపు సైలెంట్ అయ్యారు. కాకాణి మాత్రం నూతనోత్సాహం ప్రదర్శిస్తూ కార్యకర్తల్లో కొత్త జోష్ నింపాలని చూస్తున్నారు. ఈ క్రమంలో తన జిల్లా అధ్యక్ష బాధ్యతను తిరిగి స్వీకరిస్తూ పార్టీ బలోపేతానికి కార్యచరణ రచిస్తున్నారు. అలానే తన కుమార్తె పూజిత రెడ్డికి ఇప్పటికే మహిళా భాగంకి సంబంధించి రాష్ట్ర పదవి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో దక్కింది.

# కోనసీమ వైసీపీలో కుంపట్లు

కాకినాడ, సెప్టెంబర్ 27 వైఎస్సార్సీపీ ప్రకటించిన రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీల పదవుల జాబితాలో అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొంత మందికి పదవులను కేటాయించింది అధిష్టానం.. ఈ పదవుల పంపకంపై అసంతృప్తి జ్వాలలు రేకెత్తుతున్నాయన్న చర్చ జరుగుతోంది.. చాలా నియోజకవర్గాల్లో పార్టీలో ఎప్పటి నుంచో జెండా మోస్తున్నవారిని పక్కన పెట్టి కేవలం నియోజకవర్గ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్న వారికి అనుకూలంగా ఉన్నవారికే కట్టబెట్టారన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. అమలాపురం నియోజకవర్గ పరిధిలో అయితే పదవులన్నీ కేవలం మాజీమంత్రి, ప్రస్తుత అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త పినిపే విశ్వరూప్కు అనుకూలమైన వారికే దక్కాయంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని పక్కనపెట్టిన అధిష్టానం కనీసం పార్టీలో సీనియర్ల అభిప్రాయం కూడా తెలుసుకోకుండా ఏకపక్షంగా పదవులు కట్టబెడుతోందంటూ మండిపడుతున్నారు. దీనిపై ఎవ్వరూ బహిరంగంగా స్పందించకున్నా లోలోన రగిలిపోతున్నారు. సుధీర్ఘ కాలంగా పార్టీలో ఉంటూ పార్టీ కోసం పాటుపడిన వారు చాలా మంది ఉన్నారని, కానీ వారికి ఇప్పటికీ చేదు అనుభవమే ఎదురవుతోందని వాపోతున్నారట.. ఇలా అయితే పార్టీ ఎలా బలపడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.ఇటీవలే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలలో పలు హోదాల్లో 19 మందికి పదవులు ఇచ్చింది.. అయితే వీటిలో ఒకే కుటుంబంలోను, కొంత మంది నాయకులకు అనుకూలమైన వారికి పదవులు కట్టబెట్టారని ఆపార్టీలోని సీనియర్ నాయకులు గుర్రుగా ఉన్నారట.. జిల్లాలో అగ్రభాగం జిల్లా కేంద్రమైన అమలాపురం నియోజకవర్గానికి ఆరు పదవులు కేటాయించింది.. అయితే ఇందులో లోపాలను ఆపార్టీ నాయకులే ఎత్తిచూపుతున్న పరిస్థితి ఉత్పన్నమవుతుంది..ఉదాహరణకు స్టేట్ సోషల్ మీడియా వింగ్ సెక్రటరీ, స్టేట్ బూత్ కమిటీ వింగ్ సెక్రటరీ పదవులు ఒకే కుటుంబంలోని వారికే పదవులు కేటాయించారని, పార్టీలో పనిచేసేవారు ఎవరూ లేకనే ఒకే కుటుంబంలో రెండు పదువులు కట్టబెట్టారా అంటూ కొంతమంది వైసీపీ నాయకులు మండిపడుతున్నారు. ఇదే నియోజకవర్గంలో ఇచ్చిన పదవుల్లో ఓ మహిళా నాయకురాలిపై కూడా విమర్శలు ఎక్కుపెడుతున్నారు. భర్త ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ కూటమి నాయకులతో చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతుంటారని, ఆయన భార్య ఇంతకు ముందు పార్టీ కోసం ఏం కష్టపడిపోయిందంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇలా పదవులపై ఆ పార్టీలోనే అసంతృప్తి సెగలు వెళ్లగక్కుతున్నారు.. వైఎస్సార్సీపీలో కష్టపడి పనిచేసేవారికి మొండిచేయిచూపడం ఇప్పుడేమీ కొత్తకాదని పలువురు ఆపార్టీ నాయకులు చర్చించుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది.. పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసిన వారికి పార్టీలో నేటికీ గుర్తింపు లభించడంలేదని సుధీర్ఘకాలంగా పార్టీలో పాటుపడుతున్నవారిని ఇంకెప్పుడు గుర్తిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.. జిల్లా అధ్యక్షుడుగా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఉన్నా మాజీ మంత్రి విశ్వరూప్ కు వెన్నంటి ఉంటేనే వారికి గుర్తింపు లభిస్తుందని, లేకపోతే మిగిలిన వారి పని దిగదుడుపేనని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని సమాచారం. పార్టీలో అధికారంలో ఉన్నప్పుడు లేనప్పుడు అన్నతేడా లేకుండా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఇచ్చిన పదవులన్నీకేవలం విశ్వరూప్ కుటుంబానికి ఆమోదయోగ్యమైన వారికే ఇస్తున్నారని, అయితే పార్టీ కార్యక్రమాల విషయంలో ఏస్థాయిలో వారు పార్టీకి ఉపయోగపడుతున్నారో అన్నది ఇప్పటికైనా అధిష్టానం గుర్తెరగాలని హితవు పలుకుతున్నారట.. ఇప్పటికే పార్టీ తగిన నష్టాన్ని మూటకట్టుకోవాల్సి వచ్చిందని, రాబోయే రోజుల్లో ఇదే కొనసాగితే మరింత నష్టపోయే పరిస్థితి తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారట..

# స్పోర్ట్స్ న్యూస్

## అంపైర్ ఘోర తప్పిదం.. సూపర్ ఓవర్‌లో హై డ్రామా!

ఆసియా కప్ 2025 టోర్నీలో పాకిస్థాన్‌తో ఫైనల్ ముంగిట టీమిండియా అద్భుత విజయాన్నందుకుంది. శుక్రవారం శ్రీలంకతో ఉత్కంఠగా సాగిన ఆఖరి సూపర్ 4 మ్యాచ్‌లో టీమిండియా సూపర్ ఓవర్‌లో గెలచింది. చప్పగా సాగిన ఆసియా కప్ 2025 టోర్నీలో ఈ మ్యాచ్ ప్రత్యేకంగా నిలిచింది. అయితే ఈ మ్యాచ్ సూపర్ ఓవర్‌లో అంపైర్ తప్పిదం కారణంగా హైడ్రామా చోటు చేసుకుంది. అంపైర్ కారణంగా శ్రీలంక బ్యాటర్ దసన్ షనక రనౌటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. కానీ అతను మరుసటి బంతికే క్యాచ్ ఔటవ్వడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. లేదంటే ఈ వ్యవహారం తీవ్ర వివాదాస్పదమయ్యేది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 202 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ(31



బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61), తిలక్ వర్మ(34 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 49 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగగా.. సంజూ శాంసన్(23 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 39), అక్షర్ పటేల్ (15 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 21 నాటౌట్) మెరుపులు మెరిపించారు. శ్రీలంక బౌలర్లలో మహీష తీక్షణ, దుష్మంత్ చమీర, వానిందు హసరంగ, దసన్ షనక, చరిత్ అసలంక చెరో వికెట్ తీసారు.అనంతరం శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 202 పరుగులే చేసింది. పాతుమ్ నిస్సంక(58 బంతుల్లో7 ఫోర్లు, 6 సిక్స్‌లతో 107 నాటౌట్) సెంచరీతో చెలరేగగా.. కుశాల్ పెరీరా(32 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 58) హాఫ్ సెంచరీతో రాణించాడు. దసన్ షనక(11 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 22 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తీ, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా తలో వికెట్ తీసారు. దాంతో స్కోర్లు టై అయ్యి సూపర్ ఓవర్‌కు దారి తీసిందిసూపర్ ఓవర్‌లో అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్ చేయగా.. తొలి బంతికే కుశాల్ పెరీరా(0) ఔటయ్యాడు. తర్వాతి రెండు బంతులకు వైడ్ సాయంతో రెండు పరుగులే రాగా.. నాలుగో బంతిని దసన్ షనక షాట్ ఆడే ప్రయత్నం చేశాడు. కానీ బంతి మిస్సై వికెట్ కీపర్ సంజూ శాంసన్ చేతిలో పడింది. షనక క్రీజు ధాటి సింగిల్ తీసే ప్రయత్నం చేయగా.. సంజూ రనౌట్ చేశాడు. లెగ్ అంపైర్ కూడా ఔట్ అని తేల్చాడు. అయితే అంతకుముందే క్యాచ్ ఔట్ కోసం అర్ష్‌దీప్ సింగ్ అప్పీల్ చేయగా ఫీల్డ్ అంపైర్ ఔటిచ్చాడు.ఇక్కడే తెలివిగా వ్యవహరించిన దసన్ షనక క్యాచ్ ఔట్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రివ్యూ తీసుకున్నాడు. థర్డ్ అంపైర్ సమీక్షలో బంతి బ్యాట్‌కు తాకలేదని తేలింది. దాంతో నాటౌట్ ఇచ్చారు. ఈ నిర్ణయంతో భారత ఆటగాళ్లతో పాటు ప్రేక్షకులు అవాక్కయ్యారు. క్లియర్‌గా రనౌట్ అయిన తర్వాత క్యాచ్ ఔట్ సమీక్ష ఏంటని ఆశ్చర్యంగా చూశారు.కానీ అక్కడే దసన షనక తెలివి అందరికి అర్థమైంది. అర్ష్‌దీప్ సింగ్ క్యాచ్ ఔట్ కోసం అప్పీల్ చేయగానే అంపైర్ ఔటివ్వడంతో రూల్స్ ప్రకారం ఆ బంతి డెడ్ అయినట్లు. ఆ తర్వాత సింగిల్ తీసినా.. రనౌట్ చేసినా లెక్కలోకి రాదు. దాంతోనే షనక రివ్యూ తీసుకొని బచాయించగా.. భారత ఆటగాళ్లు నిరాశకు గురయ్యారు. కానీ ఆ మరుసటి బంతికే అతను క్యాచ్ ఔటవ్వడంతో సూపర్ ఓవర్‌లో శ్రీలంక ఇన్నింగ్స్ ముగిసింది. భారత్ తొలి బంతికే 3 పరుగులు చేసి గెలుపొందింది. అయితే అంపైర్ నిర్ణయాన్ని అభిమానులు తప్పుబడుతున్నారు. ఫైనల్లో ఇలానే జరిగితే పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్నిస్తున్నారు.

## ఆ ఇద్దరి వల్లే ఈ ఓటమి: శ్రీలంక కెప్టెన్

–సించారని శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక అన్నాడు.ఈ ఇద్దరు మిడిల్ ఓవర్లలో కట్టడిగా బౌలింగ్ చేశారని చెప్పాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా శుక్రవారం హోరాహోరీగా సాగిన చివరి సూపర్–4 మ్యాచ్‌లో టీమిండియా సూపర్ ఓవర్‌లో శ్రీలంకను ఓడించింది. ఆసాంతం ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్ అభిమానులను ఉక్కిరి బిక్కిరి చేసింది.ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన చరిత్ అసలంక.. తమ ఓపెనర్, సెంచరీ హీరో పాతుమ్ నిస్సంకపై ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ మ్యాచ్‌లో ఓడినా నిస్సంక తన పవర్‌ఫుల్ హిట్టింగ్‌తో ఆకట్టుకున్నాడని కొనియాడాడు. 'ఇదో అద్భుతమైన మ్యాచ్. వరుణ్ చక్రవర్తీ, కుల్దీప్ యాదవ్‌లు వచ్చి మిడిల్ ఓవర్లు వేసే వరకు ఈ మ్యాచ్‌లో మేం పై చేయి సాధించాం. నిస్సంక బ్యాటింగ్ అసాధారణం. భారత జట్టుకు అత్యంత అనుభవమైన గొప్ప బౌలర్లు ఉన్నారు.అలాంటి వారిపై నిస్సంక నిర్దాక్షిణ్యంగా



విరుచుకుపడటం చూడముచ్చటగా అనిపించింది. సూపర్ ఓవర్‌లో వీలైనన్ని ఎక్కువ పరుగులు చేయాలని చెప్పాను(నవ్వుతూ). కానీ అలా జరగలేదు. ఈ ఆసియా కప్‌లో ఆశించిన ఫలితాన్ని అందుకోకపోయినా అనేక సానుకూలాంశాలు ఉన్నాయి. మేం మంచి క్రికెట్ ఆడుతున్నాం. దురదృష్టవశాత్తు గత రెండు మ్యాచ్‌ల్లో గెలవలేకపోయాం. ఓ కెప్టెన్‌గా.. తీసుకోవడానికి ఈ టోర్నీలో చాలా సానుకూల అంశాలు ఉన్నాయి.'అని పాతుమ్ నిస్సంక చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 202 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ(31 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61), తిలక్ వర్మ(34 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 49 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగగా.. సంజూ శాంసన్(23 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 39), అక్షర్ పటేల్ (15 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 21 నాటౌట్) మెరుపులు మెరిపించారు. శ్రీలంక బౌలర్లలో మహీష తీక్షణ, దుష్మంత్ చమీర, వానిందు హసరంగ, దసన్ షనక, చరిత్ అసలంక చెరో వికెట్ తీసారు.అనంతరం శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 202 పరుగులే చేసింది. పాతుమ్ నిస్సంక(58 బంతుల్లో7 ఫోర్లు, 6 సిక్స్‌లతో 107 నాటౌట్) సెంచరీతో చెలరేగగా.. కుశాల్ పెరీరా(32 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 58) హాఫ్ సెంచరీతో రాణించాడు. దసన్ షనక(11 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 22 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తీ, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా తలో వికెట్ తీసారు. సూపర్ ఓవర్‌లో శ్రీలంక 2 పరుగులు చేసి రెండు వికెట్లు కోల్పోగా.. భారత్ తొలి బంతికే మూడు పరుగులు చేసి గెలుపొందింది.

## ఇండియాఎదే టెస్టు సిరీస్

లక్నో: ఆస్ట్రేలియాఎ టీమ్‌తో జరిగిన రెండో, చివరి టెస్టులో ఆతిథ్య ఇండియా టీమ్ ఐదు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో ఇండియా ఎ జట్టు రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 10తో సొంతం చేసుకుంది. 413 పరుగుల క్లిష్టమైన లక్ష్యాన్ని ఇండియా జట్టు ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ కెఎల్ రాహుల్ అజేయ శతకంతో జట్టును గెలిపించాడు. గురువారం మూడో రోజు ఆటలో రిటైర్డ్‌హర్ట్‌గా వెనుదిరిగిన రాహుల్ చివరి రోజు మళ్లీ బ్యాటింగ్‌కు వచ్చాడు. ప్రత్యర్థి జట్టు బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న రాహుల్ 210 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్సర్లతో 176 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. యువ ఆటగాడు సాయి సుదర్శన్ కూడా శతకం సాధించాడు. కీలక ఇన్నింగ్స్ ఆడిన సుదర్శన్ 9 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 100 పరుగులు చేశాడు. కెప్టెన్ ధ్రువ్ జురెల్ 56 పరుగులు చేసి జట్టు విజయంలో తనవంతు పాత్ర పోషించాడు. కాగా, ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 420 పరుగులు చేయగా ఇండియా 194 పరుగులకే కుప్పకూలింది. అయితే రెండో ఇన్నింగ్స్‌లో ఇండియా బౌలర్లు అద్భుత బౌలింగ్‌తో ఆస్ట్రేలియాను 185 పరుగులకే పరిమితం చేశారు. ఇక క్లిష్టమైన లక్ష్యాన్ని ఇండియా టీమ్ అలవోకగా ఛేదించి సిరీస్‌ను దక్కించుకుంది.




## చేతులు లేని ఆర్చర్.. 18 ఏళ్లకే ప్రపంచ చాంపియన్.. శీతల్ దేవికి గోల్డ్ మెడల్



వాంగ్‌జు: ఆర్చరీలో శీతల్ దేవి ప్రపంచ చాంపియన్‌గా నిలిచింది. 18 ఏళ్ల ఆ భారతీయ క్రీడాకారిణి.. పారా ప్రపంచ ఆర్చరీ పోటీల్లో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నది. రెండు చేతులు లేని శీతల్.. తన కాళ్లతోనే బాణాన్ని వదిలి .. ప్రపంచ క్రీడల్లో పతకాన్ని చేజిక్కించుకున్నది. టర్కీకి చెందిన వరల్డ్ నెంబర్ వన్ క్రీడాకారిణి జోజ్నూర్ క్యూర్ గిర్డీపై 146–143 పాయింట్లతో విజయం సాధించింది. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత కేటగిరీలో శీతల్ దేవి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకున్నది.పారా వరల్డ్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో శీతల్ దేవి ఒక్కరే చేతులు లేని క్రీడాకారిణి. ఆ దివ్యాంగ క్రీడాకారిణి .. గ్వాంగ్‌జులో అందర్నీ స్టన్ చేసింది. తన పాదం, గదవతో .. శీతల్ తన బాణాన్ని షూట్ చేస్తుంది. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మూడోసారి శీతల్ దేవి మెడల్‌ను గెలుచుకున్నది. మిక్స్‌డ్ టీమ్ బ్రాంజ్ కాంపౌండ్ ఈవెంట్‌లో తోమన్ కుమార్‌తో కలిసి పతకాన్ని సాధించింది.

## బౌలర్ రౌఫ్ ఫీజు చెల్లించనున్న పీసీబీ ఛైర్మెన్ నఖ్వీ



దుబాయ్: ఆసియాకప్‌లో గత ఆదివారం భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ క్రికెటర్లు హరీస్ రౌఫ్, ఫర్హాన్ చేసిన సంకేతాలు వివాదం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి విచారణ చేపట్టి ఆ ఇద్దర్నీ మందలించింది. ఇక బౌలర్ రౌఫ్‌కు మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించింది. అయితే రౌఫ్‌కు విధించిన ఫీజును పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మెన్‌మోషిన్ నఖ్వీ వ్యక్తిగతం చెల్లించేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌కు చెందిన సమా టీవీ ఈ అంశంపై కథనం ప్రసారం చేసింది.సూపర్–4 మ్యాచ్‌లో అభ్యంతరకర హావభావాలతో టీమ్‌ఇండియా అభిమానులను రెచ్చగొట్టేవిధంగా ప్రవర్తించిన పాకిస్థాన్ క్రికెటర్లు హరీస్ రౌఫ్, ఫర్హాన్‌పై ఐసీసీ చర్యలకు దిగింది. రౌఫ్ మ్యాచ్ ఫీజులో 30 శాతం కోత విధించగా ఫర్హాన్‌ను మందలించి మళ్లీ ఇలాంటివి చేయరాదని వార్నింగ్ ఇచ్చింది. బీసీసీఐ ఫిర్యాదు మేరకు శుక్రవారం ఐసీసీ మ్యాచ్ రిఫరీ రిచి రిచర్డ్‌సన్ ఎదుట విచారణకు హాజరైన రౌఫ్.. మ్యా చ్‌లో తాను చేసిన సంజ్ఞ (ఆపరేషన్ సిం ధూర్‌లో పాక్ సైన్యం భారత్‌కు చెందిన ఆరు ఫైటర్ జెట్లను కూల్చిందనేదానిని ప్రతిబింబించేలా చేతి వేళ్లతో ఆరు అని చూపించడం)లు భారత్‌ను ఉద్దేశించినవికావని విచారణలో చెప్పినట్టు తెలిసింది. గన్ ఫైరింగ్ సంకేతం చేసిన ఫర్హాన్‌కు వార్నింగ్ ఇచ్చారు.

## అభిషేక్, హార్దిక్ ఫైనల్లో ఆడేది డౌటే !

దుబాయ్: పాకిస్థాన్‌తో జరిగే ఆసియాకప్ ఫైనల్లో అభిషేక్ శర్మ, హార్దిక్ పాండ్యా ఆడేది డౌట్‌గా ఉంది. సూపర్ ఫోర్ స్టేజ్‌లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో సూపర్ ఓవర్‌లో ఇండియా నెగ్గిన విషయం తెలిసిందే. అయితే ఆ మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, బ్యాటర్ అభిషేక్ శర్మ శ్రీలంక ఇన్నింగ్స్ సమయంలో ఇబ్బంది పడ్డారు. బౌలింగ్‌లో ఒకే ఒక్క ఓవర్ వేసిన హార్దిక్ పాండ్యా.. ఆ తర్వాత ఫీల్డింగ్‌కు రాలేదు. ఇక అభిషేక్ శర్మ కూడా ఫీల్డింగ్‌కు రాలేదు. కండరాలు పట్టేడం వల్ల ఆ ఇద్దరూ ఇబ్బంది పడుతున్నారని బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కల్ తెలిపారు.పాండ్యా ఒకే ఒక్క ఓవర్ వేసి ఆ తర్వాత ఫీల్డింగ్ కూడా చేయలేకపోవడం ఆందోళనకరమైన అంశమే అని బౌలింగ్ కోచ్ మోర్కల్ తెలిపారు. మీడియా సమావేశంలో మోర్కల్ మాట్లాడుతూ కండరాలు పట్టేయడంతో ఇద్దరు ఆటగాళ్లు ఇబ్బందిపడుతున్నట్లు చెప్పాడు. శనివారం లేదా ఆదివారం ఉదయం హార్దిక్ పరిస్థితిని అంచనా వేసి తుది నిర్ణయం తీసుకుంటాంమన్నాడు. ప్రస్తుతం అభిషేక్ పరిస్థితి బాగానే ఉందన్నాడు.



# షుగర్ వ్యాధిగ్రస్తులు జీడిపప్పు తింటున్నారా? అయితే ఇవి తప్పక తెలుసుకోండి!



దయాబెటిస్ బాధితులు ఏది తినాలన్నా సమస్యనే. దయాబెటిస్ బాధితులు మంచి పౌష్టికాహారం తినాలి అని చెప్తారు. ఇదే సమయంలో ఏది పడితే అది తినడం దయాబెటిస్ బాధితులకు మంచిది కాదని కూడా చెబుతారు. కొంతమంది డ్రై ఫ్రూట్స్ తినాలని చెబితే, మరి కొంతమంది డ్రై ఫ్రూట్స్ తింటే మంచిది కాదని సూచిస్తారు. ముఖ్యంగా జీడిపప్పు తింటే మంచిదని కొందరు అంటే జీడిపప్పు తినడం మంచిది కాదని మరికొంతమంది హెచ్చరిస్తారు. మధుమేహంఉన్నవారు జీడిపప్పు గురించి తెలుసుకోవాలి అసలు దయాబెటిస్ బాధితులు జీడిపప్పు తినవచ్చా? తినకూడదా? తింటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనేది ప్రస్తుతం తెలుసుకుందాం.దయాబెటిస్ బాధితులు జీడిపప్పును నిరభ్యంతరంగా తినవచ్చు కానీ జీడిపప్పులో ఉండే పోషకాలను, జీడిపప్పుతో ఉండే ఉపయోగాలను, ఇదే సమయంలో ముఖ్యంగా దయాబెటిస్ బాధితులు తీసుకోవలసిన జాగ్రత్తలను తప్పకుండా తెలుసుకోవాలి. జీడిపప్పులో ఫుల్ పోషకాలు .. ఆరోగ్య ప్రయోజనాలు జీడిపప్పులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. జీడిపప్పులో హెల్దీ ఫ్యాట్స్, ఫైబర్, విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్ ,ఐరన్ వంటి పోషకాలతో ఉండే జీడిపప్పును తినడం వల్ల మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా జీడిపప్పు తినడం వల్ల కండరాలకు శక్తి వస్తుంది. ఎముకలకు బలం చేకూరుతుంది. జీడిపప్పుతో ఒత్తిడి నుండి ఉపశమనం జీడిపప్పు తింటే శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించబడుతుంది. జీడిపప్పు మన శరీరానికి కావలసిన తక్షణ శక్తిని కూడా అందిస్తుంది. జీడిపప్పును తినడం వల్ల ఒత్తిడి నుంచి బయటపడతారు. పరిమిత మోతాదులో జీడిపప్పును తింటే మధుమేహంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. అయితే దయాబెటిస్ బాధితులు జీడిపప్పును మితంగా తీసుకోవాలి. జీడిపప్పు ఇలా తింటేనే బెనిఫిట్ జీడిపప్పులో తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉన్నప్పటికీ జీడిపప్పును మితంగానే తినాలి. తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ వల్ల దయాబెటిస్ బాధితుల శరీరంలో రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ పెరగవు. ఈ కారణంతో దయాబెటిస్ బాధితులు ఎక్కువగా జీడిపప్పును తినకూడదు. పరిమితంగా తీసుకోవాలి. ఒకవేళ దయాబెటిస్ బాధితులు జీడిపప్పును తినాలంటే వాటిని ఇతర గింజ ధాన్యాలతో, డ్రై ఫ్రూట్స్ తో కలిపి తినాలి. అది కూడా మితంగానే తీసుకోవాలి. ఇక వీరు అప్పుడప్పుడు జీడిపప్పును స్నాక్స్ గా తీసుకోవచ్చు.

# ఏ వైపున పడుకుంటే గుండెకు మంచిదో తెలుసా, గురక సమస్యకూ చెక్..!!

మనం నిద్రపోయే విధానం మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. నిద్రపోవడం మాత్రమే కాదు, మనం పడుకునే విధానం కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. నిపుణుల ప్రకారం సరైన స్థితిలో నిద్రించడం వల్ల అనేక రకాల సమస్యల ను తగ్గించుకోవచ్చు. శరీరానికి నిద్ర ఎంత అవసరమో.. అదే విధంగా ఆరోగ్యకరంగా సరైన స్థితిలో నిద్ర అంతే అవసరం. దీంతో, ఎటువైపు తిరిగి పడుకోవాలి.. దీని ద్వారా ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో నిపుణులు వెల్లడిస్తున్నారు. ప్రతీ ఒక్కరూ ప్రశాంతంగా నిద్ర పోవటం వలన శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. అందునా ఎడమ వైపు పడుకోవడం వల్ల మరింత మేలు జరుగుతుంది. ఈ విధానం ద్వారా జీర్ణ క్రియను మెరుగుపరచడమే కాకుండా, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. ఎడమ వైపు పడుకోవడం వల్ల వెన్ను నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే ఈ స్థానం మీ వెన్నెముకకు మద్దతు ఇస్తుంది.



వీపుపై ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది మీ పేగులు, ప్రేగు కదలికలకు ప్రయోజనకరంగా ఉంటుంది. కుడి వైపు పడుకోవటం.. లేదా బోర్లా పడుకోవటం ద్వారా జీర్ణక్రియ సరిగా జరగకపోవడం, గాలి నిల్వలు ఏర్పడడం వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. మన గుండె ఎడమ వైపున ఉండటం వల్ల గుండె పనితీరుకు మేలు చేస్తుంది. రక్త ప్రసరణ సాఫీగా జరిగి గుండెకు మేలు జరుగుతుంది. ఒత్తిడి తగ్గడంతో పాటు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. రక్త ప్రవాహం మెరుగుపడటం వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు అవసరమైన ఆక్సిజన్ సరఫరా అవుతుంది. ఇది శరీరాన్ని చురుకుగా ఉంచి, అలసట తగ్గిస్తుంది. గురక సమస్య చాలా మందిలో కనిపించే సాధారణ సమస్య. అలసట ఎక్కువగా ఉన్నప్పుడు ఇది సహజంగా వస్తుంది కానీ కొంతమందికి ప్రతిరోజూ ఇదే సమస్యగా మారుతుంది. నిపుణుల ప్రకారం అలాంటి వారు ఎడమ వైపు నిద్రించడం మంచిది. ఈ స్థానం శ్వాస మార్గాలను తెరుచుకునేలా చేస్తుంది. ఫలితంగా గాలి సరిగా ప్రవహించి గురక తగ్గిపోతుంది. ప్రశాంతమైన నిద్ర లభిస్తుంది. అలాగే, ఎడమ వైపు నిద్రించడం కాలేయం, మూత్రపిండాలు, కడుపు పనితీరుకు కూడా మేలు చేస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. ఈ స్థితిలో పడుకోవడం వల్ల ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. తప్పు పద్ధతిలో నిద్రించడం వల్ల కలిగే సమస్యలను గుర్తించకపోతే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశముంది. అందువల్ల ఎడమ వైపు నిద్రించే అలవాటు పెంచుకోవడం ద్వారా గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్త ప్రసరణ, వెన్ను ఆరోగ్యం, నిద్ర నాణ్యత అన్నీ మెరుగుపడతాయని నిపుణులు చెబుతున్నారు.


# ఏ వైపున పడుకుంటే గుండెకు మంచిదో తెలుసా, గురక సమస్యకూ చెక్..!!

మనం నిద్రపోయే విధానం మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. నిద్రపోవడం మాత్రమే కాదు, మనం పడుకునే విధానం కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. నిపుణుల ప్రకారం సరైన స్థితిలో నిద్రించడం వల్ల అనేక రకాల సమస్యల ను తగ్గించుకోవచ్చు. శరీరానికి నిద్ర ఎంత అవసరమో.. అదే విధంగా ఆరోగ్యకరంగా సరైన స్థితిలో నిద్ర అంతే అవసరం. దీంతో, ఎటువైపు తిరిగి పడుకోవాలి.. దీని ద్వారా ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో నిపుణులు వెల్లడిస్తున్నారు. ప్రతీ ఒక్కరూ ప్రశాంతంగా నిద్ర పోవటం వలన శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. అందునా ఎడమ వైపు పడుకోవడం వల్ల మరింత మేలు జరుగుతుంది. ఈ విధానం ద్వారా జీర్ణ క్రియను మెరుగుపరచడమే కాకుండా, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. ఎడమ వైపు పడుకోవడం వల్ల వెన్ను నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే ఈ స్థానం మీ వెన్నెముకకు మద్దతు ఇస్తుంది. ప్రేగు కదలికలకు ప్రయోజనకరంగా ఉంటుంది. కుడి వైపు పడుకోవటం.. లేదా బోర్లా పడుకోవటం ద్వారా జీర్ణక్రియ సరిగా జరగకపోవడం, గాలి నిల్వలు ఏర్పడడం వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. మన గుండె ఎడమ వైపున ఉండటం వల్ల గుండె పనితీరుకు మేలు చేస్తుంది. రక్త ప్రసరణ సాఫీగా జరిగి గుండెకు మేలు జరుగుతుంది. ఒత్తిడి తగ్గడంతో పాటు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది.రక్త ప్రవాహం మెరుగుపడటం వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు అవసరమైన ఆక్సిజన్ సరఫరా అవుతుంది. ఇది శరీరాన్ని చురుకుగా ఉంచి, అలసట తగ్గిస్తుంది. గురక సమస్య చాలా మందిలో కనిపించే సాధారణ సమస్య. అలసట ఎక్కువగా ఉన్నప్పుడు ఇది సహజంగా వస్తుంది కానీ కొంతమందికి ప్రతిరోజూ ఇదే సమస్యగా మారుతుంది. నిపుణుల ప్రకారం అలాంటి వారు ఎడమ వైపు నిద్రించడం మంచిది. ఈ స్థానం శ్వాస మార్గాలను తెరుచుకునేలా చేస్తుంది. ఫలితంగా గాలి సరిగా ప్రవహించి గురక తగ్గిపోతుంది. ప్రశాంతమైన నిద్ర లభిస్తుంది. అలాగే, ఎడమ వైపు నిద్రించడం కాలేయం, మూత్రపిండాలు, కడుపు పనితీరుకు కూడా మేలు చేస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. ఈ స్థితిలో పడుకోవడం వల్ల ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. తప్పు పద్ధతిలో నిద్రించడం వల్ల కలిగే సమస్యలను గుర్తించకపోతే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశముంది. అందువల్ల ఎడమ వైపు నిద్రించే అలవాటు పెంచుకోవడం ద్వారా గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్త ప్రసరణ, వెన్ను ఆరోగ్యం, నిద్ర నాణ్యత అన్నీ మెరుగుపడతాయని నిపుణులు చెబుతున్నారు.



# ఈ ఆరింట్లో ఏ ఒక్క లక్షణం కనిపించినా.. డాక్టర్ వద్దకు పరుగులు పెట్టాల్సిందే




పంటి నొప్పి, చిగుళ్ల నుండి రక్తం కారడం లేదా దీర్ఘకాలిక దుర్వాసన దంత సమస్యలు మాత్రమే కావు. ఈ ఆరు నోటి సంబంధిత లక్షణాలు తీవ్ర అనారోగ్య సమస్యలకు సంకేతాలుగా ఉండొచ్చు. నోరు.. మొత్తం ఆరోగ్యానికి ఓ అద్దం వంటిదని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. ఓ ఆరోగ్యకరమైన వ్యక్తి నోరు ఆత్మవిశ్వాసంతో కూడిన చిరునవ్వును ఇవ్వడానికే పరిమితం కాదు.. అది మీ మొత్తం శరీర నిర్మాణం, ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపిస్తుంది. ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆహారాన్ని తీసుకోవడం మొదలుకుని అంటువ్యాధులను నిరోధించడం వరకు.. నోటి ఆరోగ్యం మీ శరీరంలోని మిగిలిన భాగాలతో ముడిపడి ఉంటుందనడంలో సందేహాలు అక్కర్లేదు. తీవ్రమైన దంత నొప్పి.. దంత నొప్పి ఎక్కువ కాలం కొనసాగినా లేదా దానిపై ఎనామిల్ చెదిరిపోయినా.. ధృడత్వం తగ్గినా ఆరోగ్యపరంగా ఏదో ఇబ్బంది ఉందనే నిర్ధారణకు రావొచ్చు. వేడి లేదా చల్లని పదార్థాలు తీసుకున్నప్పుడు నొప్పి కలగడం, జివ్వుమని లాగడం వంటివి అనారోగ్య లక్షణాలకు పునాదులుగా చెప్పుకోవచ్చు. ఈ లక్షణాలు పండ్ల కుదురు, ఎనామిల్ అరుగుదలకు దారి తీస్తాయి. చికిత్స చేయకుండా వదిలేస్తే రూట్ కెనాల్ అవసరమయ్యే పరిస్థితి కూడా తలెత్తుతుంది. సకాలంలో చికిత్స మీ దంతాలను కాపాడతాయి. చిగుళ్ల నుండి రక్తం కారడం లేదా వాపు.. బ్రష్ చేస్తున్నప్పుడు రక్తం కనిపించడం చిన్న విషయం అనిపించినా, ఇది సాధారణంగా చిగుళ్ల వాపు లేదా జింజివైటిస్ దారి తీస్తుంది. చికిత్స చేయకుండా వదిలేస్తే, ఇది పీరియాడోంటైటిస్ అనే చిగుళ్ల వ్యాధిగా మారవచ్చు. దంతాలను బలంగా ఉంచడానికి ఉపయోగపడే ఎముక, కణజాలాలను దెబ్బతీసే మరింత తీవ్రమైన చిగుళ్ల వ్యాధి. వాపు, సున్నితమైన లేదా రక్తస్రావం అయ్యే చిగుళ్లను ఎప్పుడూ విస్మరించకూడదు, ఎందుకంటే అవి మీ నోటి మరియు శరీర ఆరోగ్యం రెండింటినీ దెబ్బతీయగలవు. నోటి సమస్యలకూ సంకేతం. సరైన నోటి పరిశుభ్రత లేకపోవడం వల్ల ఆహార కణాలు పేరుకుపోతాయి. ఇది దుర్వాసన వెలువడటానికి కారణం అయ్యే బ్యాక్టీరియాకు నిలయంగా మారుతాయి. బ్రషింగ్ లేదా మౌత్ వాష్ తో మెరుగుపడని ఈ దుర్వాసన చిగుళ్ల వ్యాధి, కుహరాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలను సూచిస్తుంది. "రోజూ 2 లవంగాలు భోజనం చేశాక.. మీ శరీరంలో అద్భుతాలు జరుగుతాయి..!" దవడ నొప్పి.. నమిలేటప్పుడు లేదా మాట్లాడేటప్పుడు దవడలో అసౌకర్యంగా అనిపిస్తే అది టెంపోరోమాండిబులర్ జాయింట్ రుగ్మతలకు సంబంధించినవి కావచ్చు. డెంటల్ టెర్మనాలజీలో దీన్ని టీఎంజే అని పిలుస్తారు. చికిత్స చేయకుండా వదిలేస్తే ఈ ఎంఓఏ సమస్యలు అధికమౌతాయి. నొప్పిని తగ్గించడానికి డెంటిస్టులు బైట్ అడ్జస్ట్మెంట్స్ లేదా నైట్ గార్డ్స్ వంటి చికిత్సలను సిఫారసు చేస్తారు. పొడి నోరు.. కొన్ని రకాల హానికారక ఆమ్లాలను నివారించడం, బ్యాక్టీరియాను తొలగించడం ద్వారా మీ నోటిని ఆరోగ్యంగా ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.. లాలాజలం. మందులు లేదా ఇతర వ్యాధుల వల్ల తరచుగా నోరు పొడిబారుతుంటే అది అనారోగ్యకారకమే. పొడి నోరు, దంత క్షయం, పంటి కుదుళ్లు అంటువ్యాధుల ప్రమాదాన్ని ఇది పెంచుతుంది. పగిలిన పెదవులు, నోటి మూలల్లో పుండ్లు, గరుకైన నాలుక, ఆహార పదార్థాలను మింగడంలో ఇబ్బంది కలిగించడం వంటి సమస్యలు తలెత్తుతాయి. నోటి పుండ్లు.. అప్పుడప్పుడు పుండ్లు సాధారణం, కానీ నిరంతరంగా అవి వస్తోండటం లేదా నయం కాని గాయాలు, అంటువ్యాధులు లేదా, కొన్ని అరుదైన సందర్భాల్లో అవి.. నోటి క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్యలకు దారి తీయవచ్చు. ఒక పుండు రెండు వారాలకు మించి ఉంటే డాక్టర్ల సలహా తీసుకోవలసిన సమయం ఆసన్నమైనట్టే.

# యాపిల్ సైడర్ వెనిగర్ బీపీ, డయాబెటిస్ బాధితులకు దివ్యౌషధం - ఈ జాగ్రత్తలతో..!!

యాపిల్ సైడర్ వెనిగర్. దీంతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు. యాపిల్ పండ్లను పులియబెట్టి యాపిల్ సైడర్ వెనిగర్‌ను తయారు చేస్తారు. ఇది అనేక పోషకాలను, ఔషధ విలువలను కలిగి ఉంటుంది. మనకు అనేక లాభాలను అందిస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌లో అసిటిక్ యాసిడ్ ప్రధాన సమ్మేళనంగా ఉంటుంది. ఇది మనకు ఆరోగ్య ప్రయోజనాలను కలగజేస్తుంది. బీపీ, డియాబెటిక్ నియంత్రణలోనూ మేలు చేస్తుంది. అయితే, వినియోగంలో మాత్రం జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. యాపిల్ సైడర్ వెనిగర్ షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తీసుకుంటే శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అధికంగా బరువు ఉన్నవారు కూడా దీన్ని తీసుకుంటే మేలు జరుగుతుంది. శరీరంలోని కొవ్వు కరిగేలా చేస్తుంది. కనుక బరువు తగ్గాలని చూస్తున్నవారు రోజూ దీన్ని తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌ను రోజూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. యాపిల్ సైడర్ వెనిగర్‌లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే బ్యాక్టీరియా, వైరస్‌లను నాశనం చేస్తాయి. దీంతో ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. రోగాలు రాకుండా ఉంటాయి. మరిన్ని కనుగొనండి సినిమా వార్తా సేవలు జిల్లా వార్తా సేవలు లైఫ్ స్టైల్ గైడ్ క్రీడా విశ్లేషణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవలు ఇక, యాపిల్ సైడర్ వెనిగర్ అంటే పులిసిన ఆహారం. కనుక ఇది జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది. ఇది ప్రో బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్ లో ఆమ్లత్వం అధికంగా ఉంటుంది. కనుక దీన్ని నేరుగా తాగకూడదు. నీటితో కలిపి తాగాల్సి ఉంటుంది. దంతాలకు ఇది తగలకుండా తాగాల్సి ఉంటుంది. లేదంటే దంతాలపై ఉండే ఎనామిల్ పొర దెబ్బ తినే అవకాశాలు ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్‌ను నేరుగా తాగితే ఆహార నాళంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు వస్తాయి. కనుక కచ్చితంగా నీటితో కలిపి తీసుకోవాల్సి ఉంటుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌ను రోజుకు 15 నుంచి 30 ఎంఎల్ మోతాదులో తీసుకోవచ్చు. ఉదయం అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాల్సి ఉంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ రోజంతా నియంత్రణలో ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్‌ను నెమ్మదిగా తాగాలి. ఒకేసారి తాగేయకూడదు. ఇలా యాపిల్ సైడర్ వెనిగర్‌ను తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.






# ముద్దుగుమ్మకు మరో లైఫ్ అండ్ డెత్ మ్యాటర్..!



సినిమా ఇండస్ట్రీలో హీరోలకు, హీరోయిన్స్‌కి ప్రతి సినిమా లైఫ్ అండ్ డెత్ మ్యాటర్ అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా కెరీర్ ఆరంభంలో ప్రతి సినిమా విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి, లేదంటే ఫ్లాప్ వచ్చి కెరీర్ మొత్తం నాశనం అయ్యే అవకాశాలు ఉంటాయి. అందుకే కెరీర్ ఆరంభంలో నటీనటుల ఎంపిక సరిగ్గా లేకుంటే మొత్తం కెరీర్ ఎఫెక్ట్ కావడం మనం చూస్తూ ఉన్నాం. కెరీర్ ఆరంభంలో రెండు మూడు వరుస హిట్స్ పడితే స్టార్‌డం దక్కించుకోవడం జరుగుతుంది. అదే కెరీర్ ఆరంభంలో ఫ్లాప్స్ పడితే కెరీర్‌లో ముందుకు సాగడమే కష్టం అవుతుంది. అందుకే బాలీవుడ్‌తో పాటు అన్ని భాషల ఇండస్ట్రీలోనూ హీరోయిన్స్ కెరీర్ పరంగా నిలదొక్కుకోవాలంటే మినిమం హిట్స్ పడాల్సిందే. కానీ జాన్వీ కపూర్ లక్కీగా పెద్ద హిట్స్ పడకున్నా తన అందంతో పాటు, తన బ్యాక్ గ్రౌండ్ కారణంగా ఇండస్ట్రీలో నెగ్గుకు వస్తున్న విషయం తెల్సిందే. ం జాన్వీ కపూర్ బాలీవుడ్ ఎంట్రీ శ్రీదేవి నటవారసురాలిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన జాన్వీ కపూర్‌కి మంచి ఆరంభం లభించింది. అయితే కమర్షియల్‌గా బిగ్ సక్సెస్‌లను దక్కించుకోవడంలో జాన్వీ కపూర్ విఫలం అయింది. అయినా కూడా సోషల్ మీడియాలో ఈమె అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు గుర్తింపు దక్కించుకుంటూ వచ్చింది. జాన్వీ కపూర్ అందంతో ఆకట్టుకోవడంతో సినిమాల్లో ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. ఆ మధ్య వచ్చిన పరమ్ సుందరి సినిమాతో జాన్వీ కపూర్ ఖచ్చితంగా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా భావించారు. ఆమె కూడా పరమ్ సుందరి విషయంలో చాలా ఆసక్తిని పెంచుకుంది. కానీ నిరాశనే మిగిల్చిన విషయం తెల్సిందే. ఇప్పుడు ఈమె వరుణ్ ధావన్‌తో కలిసి 'సన్నీ సంస్కారికి తులసి కుమారి' సినిమాతో రాబోతున్న విషయం తెల్సిందే. సన్నీ సంస్కారికి తులసి కుమారి మూవీ ఈ సినిమాను దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అక్టోబర్ 2న విడుదల కాబోతున్న ఈ సినిమాతో జాన్వీ కపూర్ హిట్ కొట్టే అవకాశాలు ఉన్నాయని నమ్మకంగా ఉన్నారు. జాన్వీ కపూర్ ఈ సినిమాలో వరుణ్ ధావన్ తో కలిసి చేసిన రొమాన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశాలు ఉన్నాయి అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయింది. ఇప్పటికే ఈ సినిమాకు యూ/ఎ సర్టిఫికెట్ వచ్చింది. ధర్మ నేపథ్యంలో రూపొందిన ఈ రొమాంటిక్ కామెడీ సినిమాలో విభిన్నమైన ప్రేమ కథలు ఉండబోతున్నాయట. బ్రేకప్ లవ్ స్టోరీలతో పాటు, కొత్త ప్రేమలు ఎలా పుడుతాయి, ఆ సమయంలో భావోద్వేగాలు ఎలా ఉంటాయి అనేది సరదాగా చూపించే ప్రయత్నాన్ని దర్శకుడు చేశాడని మేకర్స్ చెబుతున్నారు. బాలీవుడ్‌లో ఇప్పటికే చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరుస్తూ వచ్చాయి. పరమ్ సుందరి మాదిరిగా ఈ సినిమా సన్నీ సంస్కారికి తులసి కుమారి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిస్తే జాన్వీ కపూర్ కి హిందీలో ఆఫర్లు తగ్గే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందుకే బాలీవుడ్‌లో జాన్వీ కపూర్‌కి ఈ సినిమా లైఫ్ అండ్ డెత్ మ్యాటర్ అన్నట్లుగా మారింది. కేవలం జాన్వీ కపూర్‌కి మాత్రమే కాకుండా వరుణ్ ధావన్ విషయంలోనూ ఇదే పరిస్థితి. ఆయన గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. అందుకే ఈ సినిమా విషయమై ఆయన ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఉన్నారు. వీరిద్దరికీ ఈ సినిమా ఎంత ముఖ్యమో అనేది సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు నటనలో ప్రతిభ ఉన్న జాన్వీ కపూర్‌కి ఈ సినిమా, రామ్ చరణ్ తో చేస్తున్న పెద్ది సినిమా హిట్‌ను అందిస్తాయా అనేది చూడాలి.



# మీనాక్షి కొత్త జర్నీ... విమర్శలు తప్పవా?



తెలుగు ప్రేక్షకులకు ఇచట వాహనములు నిలుపరాదు సినిమాతో సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. తెలుగులో ఈ అమ్మడికి వరుస ఆఫర్లు వచ్చాయి. గత ఏడాదిలో ఈమెకు లక్కీ భాస్కర్ సినిమాతో హిట్ దక్కింది. గత ఏడాదిలో ఈమె తెలుగులో గుంటూరు కారం, మట్కా, మెకానిక్ రాకీ సినిమాలతో పాటు రెండు తమిళ సినిమాలు సైతం చేసింది. కానీ లక్కీ భాస్కర్ మినమా మిగిలిన సినిమాలు పెద్ద విజయాన్ని కట్టబెట్టలేదు. ఈ ఏడాదిలో ఈమెకు సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ విజయం దక్కింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా తర్వాత మీనాక్షి చౌదరి ఫుల్ బిజీ అవుతుందని అంతా భావించారు. కానీ అనూహ్యంగా సంక్రాంతికి వస్తున్నాం తర్వాత ఇప్పటి వరకు ఒకే ఒక్క తెలుగు సినిమాను ఈమె కమిట్ అయింది. వస్తున్న చిన్న కథలను సున్నితంగా తిరస్కరిస్తున్న మీనాక్షి వద్దకు పెద్ద ఆఫర్లు రావడం లేదని టాక్. బాలీవుడ్‌లో ఎంట్రీకి మీనాక్షి రెడీ మీనాక్షి చౌదరి తెలుగులో ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో నటిస్తోంది. ఆ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని సంక్రాంతికి విడుదలకు రెడీ అవుతోంది. ఆ సినిమాపై కూడా మీనాక్షి చాలా ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. 2025 సంక్రాంతి మాదిరిగానే 2026 సంక్రాంతికి భారీ విజయం ఖాయం అని ఆమె ధీమాతో ఉందనే వార్తలు వస్తున్నాయి. ఆ ధీమా కారణంగానే ఈ ఏడాదిలో ఇతర సినిమాలను ఎక్కువగా కమిట్ కావడం లేదు అనేది చాలా మంది అభిప్రాయం. తెలుగులో కొత్త సినిమాలకు సున్నితంగా నో చెబుతున్న మీనాక్షి చౌదరి హిందీలో మాత్రం నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో సౌత్ హీరోయిన్స్ బాలీవుడ్‌లో నటించాలని కోరుకుంటున్నారు. కనుక మీనాక్షి చౌదరి సౌతం బాలీవుడ్‌లో అడుగు పెట్టాలని ఆశ పడుతున్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్‌లో మీనాక్షి చౌదరి ఎంట్రీకి రంగం సిద్ధం అయింది. జాన్ అబ్రహం హీరోగా నటిస్తున్న ఫోర్స్ ఫ్రాంచైజీ మూడో పార్ట్‌లో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరిని హీరోయిన్‌గా ఎంపిక చేశారని సమాచారం అందుతోంది. బాలీవుడ్‌కి చెందిన పలువురు హీరోయిన్స్‌ను పరిశీలించిన మేకర్స్ సంతృప్తి చెందలేదని, సౌత్ కి చెందిన హీరోయిన్స్‌లోనూ ఇద్దరు ముగ్గురిని పరిశీలించి చివరకు మీనాక్షి చౌదరిని ఎంపిక చేశారని తెలుస్తోంది. భావ్ ధులియా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో మీనాక్షి చౌదరి బాలీవుడ్‌లో గ్రాండ్‌గా ఎంట్రీ ఇవ్వాలని ఆశ పడుతోంది. మరి ఈ సినిమాతో ఆమెకు హిట్ దక్కేనా చూడాలి. బాలీవుడ్‌లో మీనాక్షి ఎంట్రీ ఇవ్వడం అనేది ఆమెకు గుడ్ న్యూస్. కానీ ఆమె అభిమానులు మాత్రం కాస్త అసహనంతో ఉన్నారనే వార్తలు వస్తున్నాయి. ంశ్రీబనీ ఖీవజీట – ముంబై ఆఫీస్ కోసం యంగ్ మీనాక్షి చౌదరికి ప్రస్తుతం టాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉంది. ఇలాంటి సమయంలో టాలీవుడ్‌లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తే బాగుంటుంది. కానీ బాలీవుడ్‌లో సినిమాలు చేయడం అది కూడా పెద్దగా స్టార్‌డం లేని జాన్ అబ్రహంతో సినిమా చేయడం ఎంత వరకు కరెక్ట్ అంటూ ప్రశ్నిస్తున్నారు. అభిమానులు ఈ విషయంలో కాస్త అసహనం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో మీనాక్షి చౌదరిని ట్యాగ్ చేస్తూ బాలీవుడ్ సినిమా ఎంపిక గురించి విమర్శలు చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు. మీనాక్షి చౌదరి కి ఉన్న స్టార్‌డం కి తెలుగులో మంచి సినిమా ఆఫర్లు వస్తాయి, బాలీవుడ్‌లోనూ యంగ్ స్టార్ హీరోలకు జోడీగా నటించే స్థాయి ఆమెది. అయినా కూడా ఎందుకు జాన్ అబ్రహం వంటి సీనియర్‌తో నటించాలంటూ ప్రశ్నిస్తున్నారు. సినిమా పూర్తి అయిన తర్వాత కూడా మీనాక్షి చౌదరికి విమర్శలు తప్పకపోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.





# యువహీరో పెళ్లి తేదీ వాయిదా?



అక్టోబర్ లో కొన్ని శుభముహూర్తాలు పెళ్లి కొడుకుల్లో ఉత్సాహం పెంచుతున్నాయి. కానీ కొందరికి అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ఇప్పుడు అలాంటి ఒక అంతరాయం అల్లు కుటుంబంలో శుభ వేడుక వాయిదా పడటానికి కారణమైందని గుసగుస వినిపిస్తోంది. అల్లు అరవింద్ కుమారుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోదరుడు అల్లు శిరీష్ పెళ్లితో లైఫ్ లో స్థిరపడేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయని ఇటీవల మీడియాలో కథనాలొచ్చాయి. తాజా సమాచారం మేరకు ఈ పెళ్లి కొద్దిరోజుల పాటు వాయిదా పడిందని సమాచారం. శిరీష్ త్వరగా పెళ్లి చేసుకుని స్థిరపడాలని ఇంట్లో చాలా కాలంగా ఒత్తిడి ఉంది. అతడు ముప్పైలలో ఉన్నాడు. త్వరగా పెళ్లాడాలని అందరూ కోరుకుంటున్నారు. కానీ అతడు పెళ్లికి ఓకే చెప్పడానికి సమయం తీసుకున్నాడని కథనాలొచ్చాయి. ప్రముఖ కథానాయికతో కొంతకాలంగా ప్రేమలో ఉన్నాడని కథనాలొచ్చినా ఈ పుకార్లను అతడు ధృవీకరించలేదు దీంతో శిరీష్ కి అరవింద్ ఒక పెద్దింటి సంబంధం వెతికారని హైదరాబాద్ కి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తెతో శిరీష్ సంబంధం కుదిరిందని వార్తలు వచ్చాయి. ఈ అక్టోబర్ లో బలమైన పెళ్లి ముహూర్తాలున్నాయి. కానీ ఈ పెళ్లి అనూహ్యంగా వాయిదా పడిందని సమాచారం. దీనికి కారణం ఇటీవల శిరీష్ అమ్మమ్మ గారైన అల్లు కనరత్నం స్వర్గస్తులు కావడంతో, నిరవధికంగా వేడుక వాయిదా పడిందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. 2026లో వివాహం ఉంటుందని కూడా టాక్ వినిపిస్తోంది. ఇక అల్లు శిరీష్ నటనా కెరీర్ గురించి ఎలాంటి సమాచారం లేదు. అతడు తన తదుపరి చిత్రాన్ని ఇంకా ప్రకటించలేదు.

# స్విమ్మింగ్ ఫూల్‌లో అందాల శ్రియ



టాలీవుడ్‌లో ఇష్టం సినిమాతో అడుగు పెట్టిన శ్రియ తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకుంది. తెలుగు స్టార్ హీరోల్లో దాదాపు అందరితోనూ నటించి మెప్పించిన శ్రియ ఇప్పటికీ సినిమాల్లో నటిస్తూ మెప్పిస్తుంది. ఈ ఏడాదిలో రెట్రో, మిరాయ్ సినిమాలతో వచ్చిన శ్రియ ఆకట్టుకుంది. ముఖ్యంగా మిరాయ్ సినిమాలో హీరో తేజ కి సమానమైన పాత్ర అంటూ ప్రశంసలు దక్కించుకుంది. శ్రియను చాలా విభిన్నంగా చూశామని ఆమె ఫ్యాన్స్‌తో పాటు అంతా కూడా ప్రశంసలు కురిపించారు. మిరాయ్ సినిమాలో తల్లి పాత్రలో కనిపించడంతో పాటు, ఒక సీరియస్ పాత్రను పోషించడం ద్వారా శ్రియ అందరి దృష్టిని ఆకర్షించింది. అలాంటి పాత్రలను శ్రియ మరిన్ని చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. పెళ్లి అయ్యి తల్లి అయిన తర్వాత కూడా శ్రియ ఫుల్ స్వింగ్‌లో సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉండటం విశేషం. సుజీత్ ఏమన్నారంటే? శ్రియకి ఇన్‌స్టాగ్రామ్‌లో భారీ ఫాలోయింగ్ సినిమాల్లో మాత్రమే కాకుండా సోషల్ మీడియాలోనూ శ్రియా చాలా యాక్టివ్‌గా ఉంటుంది. దాదాపుగా 5 మిలియన్‌ల ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న శ్రియ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. అంతే కాకుండా సోషల్ మీడియా ద్వారా తన ఫ్యామిలీ ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. పాపతో కలిసి శ్రియ రెగ్యులర్‌గా టూర్స్‌కి వెళ్లడం, అక్కడ తీసుకున్న ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా ఫ్యామిలీతో కలిసి శ్రియ శ్రీలంక వెళ్లింది. అక్కడ సరదాగా ఎంజాయ్ చేస్తున్న ఫోటోలను షేర్ చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. శ్రియ కూతురు అప్పుడే ఇంత పెద్దగా అయిందా అంటూ చాలా మంది కూడా కామెంట్స్ చేస్తున్నారు. ఇదే సమయంలో శ్రియ అందం గురించి ప్రముఖంగా కామెంట్స్ చేస్తున్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**